సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

మంగళవారం 30 జనవరి 2024 : పేజీలు 11

# జిల్లాలో ఎన్నికలకు ముందస్తుగా సన్నద్ధంకండి

**-ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి వుండాలి**

**-ఈఆర్వోలు,నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**రానున్న ఎన్నికలకు అధికారులందరూ సంసిద్ధం కావాలని కలక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని వీసి హాలు లో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య ప్రవీణ్ చంద్,అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, ఏఎస్పి తుషార్ డుడి, డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ లతో కలిసి వచ్చే సాధారణ ఎన్నికల నిర్వహణపై ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ఈఆర్వోలు,నోడల్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఇప్పటికే ఈఆర్వోలు,నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగిందన్నారు. వీటిపై ప్లాన్ ఆఫ్ ఆక్షన్ ను రుపొందించి తనకు పంపించాల్నారు. ఈ విషయం పై ఇప్పటికే విధులు కేటాయించిన వారితో వారు మిగతా 2లో

# ఏపి నా పుట్టినిల్లు..సేవ చేయడానికి వచ్చా..

**-నాన్న రాజశేఖర్ రెడ్డి రక్తమే నాలో ఉంది,**

**-కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో**

**-ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి..**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**మార్క్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైస్సార్ ఆయన పథకాలే ఒక మార్క్ అని ఏపీసిసి షర్మిలా రెడ్డి అన్నారు, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రోజుకో జోకర్ ను తెస్తున్నారు. నాపై నిందలు వేపిస్తున్నారు అన్నారు, సాక్షి సంస్థలో నాకు సగ భాగం ఉంది అని పేర్కొన్నారు, ఎన్ని నిందలు వేసినా నేను వైఎస్ షర్మిలా రెడ్డి నే, నాన్న రక్తమే నాలో ఉంది. పులి కడుపున పులే పుడుతుంది, ఆంధ్ర రాష్ట్రం నా పుట్టినిల్లు. ఇక్కడ ప్రజలకు సేవ చేయడానికే వచ్చా నాపై ఎన్ని నిందలు వేస్తారో వేయండి అన్నారు, ఎడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి ఈ కడప బిడ్డ. పులివెందుల పులి తెల్లని పంచే కట్టు మొహం నిండా చిరునవ్వు ఇవ్వాళ్టి వరకు తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు, వైఎస్సార్ పథకాలతో ముఖ్యమంత్రి అంటే ఇలా పని చేయాలని నిరూపించాడు, వైఎస్సార్ పథకాలు పొందని గడపే లేదు పార్టీలకు అతీతంగా అందరూ పథకాలు పొందారు వైఎస్సార్ మార్క్ అంటే ఇలా అని తెలిపారు అన్నారు, రైతులకు రుణమాఫీ, 50 లక్షల మంది బిడ్డలకు ఫీజు రీయింబర్స్మెంట్, 46 లక్షల పేదలకు పక్కా ఇండ్లు కట్టడం, రైతును రాజు చేయడం, 108, మాట తప్పడం మడమ తిప్పడం వైఎస్సార్ కి చేతకాదు అన్నారు, తనకు మేలు చేస్తే జీవితాంతం గుర్తు పెట్టుకోవడం నా అనుకున్న వాళ్లకు ప్రాణం సైతం ఇవ్వడం, నమ్మిన వాళ్ళను మనసులో ఎప్పటికీ ఉంచుకోవడం ఆయనకే సాధ్యమన్నారు, ప్రజలకు అందుబాటులో ఉండటం, పథకాలు అందుతున్నాయో లేదో చూడటం, ఇదే కడప జిల్లాకు వైఎస్సార్ ఎంతో చేశాడు అని తెలిపారు, వైఎస్సార్ బ్రతికి ఉంటే కడప జిల్లాకు కడప స్టీల్ వచ్చేది, వైఎస్సార్ శంకుస్థాపన చేశారు, కడప స్టీల్ వచ్చి ఉంటే 20 వేల ఉద్యోగాలు వచ్చేవి లక్ష మందికి పరోక్షంగా ఉపాధి దొరికేది, కడప స్టీల్ ఒక కల గానే మిగిలిపోయింది అన్నారు, కాంగ్రెస్ పార్టీ కడప స్టీల్ ప్రాజెక్ట్ ను విభజన హామీల్లో పెట్టింది చంద్రబాబు 18 వేల కోట్లతో అని మళ్ళీ శంకుస్థాపన చేశారు, బాబు 5 ఏళ్లలో కడప స్టీల్ పై నిర్లక్ష్యం వహించారన్నారు, జగన్ అన్న దీక్షలు కూడా చేశారు, ముఖ్యమంత్రి అయ్యాక జగన్ అన్న రెండు సార్లు శంకుస్థాపన చేశారు కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారు అన్నారు, వైఎస్సార్ హయాంలో కడప నుంచి బెంగళూర్ వరకు రైల్వే లైన్ అనుమతి తెచ్చారు, కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్ కు నిధులు కూడా తెచ్చారు, 25 కిలేమేటర్ల వరకు నిర్మాణం జరిగింది, వైఎస్సార్ మరణం తర్వాత ఈ ప్రాజెక్ట్ పట్టింపు లేదు అన్నారు, జగన్ రెడ్డి హయాంలో ఈ రైల్వే లైన్ అవసరం లేదని లేఖ రాశారు, ఒక చిన్న లైన్ చాలని సర్దుకున్నారు అన్నారు, మట్టి బిందెను తీసుకొని బంగారు బిందె ఇచ్చినట్లు ఉంది అని అన్నారు, మోడీ తో దోస్తీ చేసే మీరు ఎందుకు ఈ ప్రాజెక్టులను తేలేక పోయారు అని ప్రశ్నించారు, అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకు పోతే ఇంత వరకు మరమ్మత్తులు లేవు రోడ్డున పడ్డ కుటుంబాలను పట్టించుకోలేదు వైఎస్సార్ తన జీవితంలో బీజేపీని ఎప్పటికీ వ్యతిరేకించారు అని తెలిపారు, అలాంటి వ్యక్తి ఆశయాలను జగన్ నిలబెడుతున్నరా అన్నారు, వైఎస్సార్ మైనారిటీలను ప్రేమించే వారు ఇప్పుడు జగన్ మైనారిటీల పై బీజేపీ దాడులు చేస్తుంటే స్పందించడం లేదు వైఎస్సార్ ఆశయాలను కొనసాగించలేనీ మీరు వైఎస్సార్ వారసులు ఎలా అవుతారు అన్నారు, బీజేపీ నీ అడిగే దమ్ములేదు నిలదీసే దమ్ము కూడా లేదు పోలవరం అడిగే సత్తా లేదు హోదా కోసం కొట్లాడే పరిస్థితి లేదు, దేశంలో బీజేపీ వేరే అర్థం ఉంటే ఇక్కడ మాత్రం, బాబు, జగన్, పవన్ లాగా ఉందన్నారు, ఈ ఎన్నికల్లో మన జాతకాలు మారాలి కడప నా పుట్టిన ఇల్లు జగన్ లాగే నేను ఇక్కడే పుట్టా, జమ్మల మడుగు ఆసుపత్రిలో నేను పుట్టాను అన్నారు, జగన్ కి నేను వ్యతిరేకి కాదు జగన్ అన్నది రక్తమే కానీ జగన్ అన్న అప్పటి మనిషి కాదు ఇప్పటి జగన్ ను ఎప్పుడు చూడలేదు అన్నారు, జగన్ క్యాడర్ కి, మిగతా 2లో

# పులివెందుల అభివృద్ధి పురోగమనమా...తీరోగమనమ

**-ఆయకట్టు ద్వారా ఒక్క ఎకరాకు అయిన నీరు అందించారు**

**-నాడు నేడు కింద 50% సౌకర్యాలు కూడా విద్యార్థులకు అందించలేదు**

**-పాడ అభివృద్ధి పనులపై సమాచారం అడిగితే సమాధానం ఇచ్చే నాధుడే కరువయ్యారు**

**-వైకాపా ప్రభుత్వ తీరుపై టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మండిపాటు**

**పులివెందుల మేజర్ న్యూస్:** 2019 లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి నేటి వరకు





కూడా పులివెందులలో నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి పనులు పురోగమనమా లేక తిరోగమనఆ దిశగా వెళ్తున్నాయా అర్థం కాలేని పరిస్థితి అని ఆయకట్టు ద్వారా ఒక్క ఎకరాకు కూడా మీరు అందించినటువంటి దాఖలు కూడా ప్రభుత్వానికి లేదు అని నాడు నేడు కింద ఎంతో అభివృద్ధి చేశాం అంటున్న ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సదుపాయ కల్పనలో 50శాతం కూడా సౌకర్యాలు కల్పించడం లేదని ఆడ అభివృద్ధి పనులపై ఎంతెంత ఖర్చు పెట్టారు అని అడిగితే సమాధానం ఇచ్చే నాధుడే కరువయ్యారని వైకాపా ప్రభుత్వతీరుపై టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం పులివెందుల నియోజకవర్గ పరిధిలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల తీరుపై పాత్రికేయులకు ప్రత్యక్షంగా చూపించే చర్యల్లో భాగంగా తొండూరు మండలం కోరగుంట పరిసర మిగతా 2లో

## సచివాలయాల్లో జగనన్న ఇంటి స్థలాల

# రిజిస్ట్రేషన్లను వెంటనే ప్రారంభించాలి

**-ఈ 30న ప్రతి సచివాలయంలో టెస్ట్ రిజిస్ట్రేషన్ జరగాలి**

**-జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**

**-ఫిబ్రవరి రెండో వారంలో ముఖ్యమంత్రివర్యులుచే లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ల పత్రాల పంపిణీ**

**-రాష్ట్ర భూ పరిపాలన శాఖ కమిషనర్ జి సాయి ప్రసాద్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని సచివాలయంలో జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌లను వెంటనే ప్రారంభించాలని ఇందుకు తగిన కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం "నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు" స్థలాల రిజిస్ట్రేషన్ అంశంపై విజయవాడ నుంచి రాష్ట్ర భూ పరిపాలన శాఖ కమిషనర్ జి.సాయిప్రసాద్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ డిఆర్ఓ సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన శాఖ కమిషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో వారంలో ముఖ్యమంత్రివర్యులుచే లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ల పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. రీ సర్వే పూర్తయి, ఎల్‌పీఎం (ల్యాండ్ పార్సిల్ నంబర్) మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
30 జనవరి 2024

# జాతీయస్థాయిలో పథకాలను సాధించిన యర్రగుంట్ల విద్యార్థులు




**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** విద్యార్థులలో విద్యతోపాటు ఆటల పోటీలలో కూడా సంపాదించినప్పుడు మాత్రమే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతికి దోహదపడుతుందని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆటల పోటీలకు ప్రాధాన్యత ఇస్తుంటారు.అందులో భాగంగా 27 28 తేదీలలో జరిగిన తైకాండో ఆర్ట్స్ నిర్వహించిన అంతర్జాతీయ ఛాంపియన్షిప్ 2024 జూనియర్స్, మహిళల విభాగంలో దాదాపు 300 మందికి పైగా పాల్గొన్న ఈ పోటీలలో 10 బంగారు పథకాలు, 1 వెండి పథకాలను సాధించారని,ఈ పథకాలు సాధించిన వారిలో జూనియర్ విభాగానీచెందిన అభిలాష్, షామీర్ హుస్సేన్,దస్తగిరి, సబ్ జూనియర్ విభాగానికి చెందిన ఏ ఎం డి జిశాన్, రెడ్డి సాకేత్, యాఘన్యాహిత్, మహిళా విభాగంలో కీర్తన, రెడ్డి లక్ష్మి, వెంకటదీప్తి, శివగంగా, బంగారు పతకాలు, యశ్వంత్ రెడ్డి పథకాన్ని సాధించారని, యర్రగుంట్ల కు కోచ్ దినేష్, సీనియర్ మాస్టర్ సుమన్ బాబులు తెలిపారు. గ్రాండ్ మాస్టర్ నాగూర్ మాస్టర్ ఇంటర్నేషనల్ స్టైకాండో అకాడమీ లో శిక్షణ పొందుతున్నట్లు వారు తెలిపారు.

# ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి బ్యాడ్మిడన్ విన్నర్స్ ను అభినందించిన యర్రపురెడ్డి అజయ్ రెడ్డి



**సుండుపల్లె మేజర్ న్యూస్:**ఆడుదాం ఆంధ్రలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో బాడ్మింటన్డ బుల్స్ విజేతలు అబ్దుల్ హమీద్, ఆఫ్జల్ ను మండల వైకాపా యువ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి 5 వేలు నగదు ఇచ్చి అభినందించారు. మరియు వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి లో కూడా బాగా ఆడి విజయం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు డా. సయ్యద్ అహ్మద్ పాల్గొన్నారు.విజేతలకు మాజీ మండల సర్పంచ్ జయమ్మ, జేసీఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, కో ఆప్షన్ మెంబెర్ కలీం బాషా, కోచ్ హరీకుమార్, కే ఎం ఇండోర్ స్టేడియం యాజమాన్యం కాలేషా, రవి, విజయ్ కుమార్ లు అభినందించారు.

# ఓబులవారిపల్లె ఎస్సైగా చిన్న పెద్దయ్య



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై గా చిన్న పెద్దయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులతో మమేకమై స్థానికల సమస్యలుపై త్వరగా స్పందిస్తానని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ భద్రత ప్రమాణాలు పాటించాలి

### -మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్




**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ చట్టపరమైన భద్రత ప్రమాణాలు పాటించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చునని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా సోమవారం పులివెందల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జాతీయ భద్రత 35వ మహోత్సవాల సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు మరియు బస్సు డ్రైవర్లకు బాల ఆంజనేయులు కంటి వైద్య నిపుణులతో కంటి చూపు పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ సిబ్బంది, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది, కంటి చూపు నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికలకు ముందస్తుగా సన్నద్ధంకండి

**(మొదటి పేజీ తరువాయి)**తీసుకున్న చర్యలను ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణను అధికారులు క్రమ శిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని,విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణా చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులకు కేటాయించిన విధులను నిబంధనల ప్రకారం చేపట్టవలసి వుంటుందని అన్నారు. ఈ మేరకు అధికారులు ఎన్నికల నిర్వహణ పై ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన నిబంధనలపై పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. పోలింగ్ రూట్ లను, పోలింగ్ కేంద్రాలను ఫిజికల్ గా వెళ్లి పరిశీలించాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు,ఫర్నిచర్, విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు,అప్రోచ్ రోడ్లు, వెబ్ క్యాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్, ఇంటర్నెట్,సెల్ నెట్వర్క్ సిగ్నల్...లాంటి సౌకర్యాలు పనులు ఎంత మేర పురోగతిలో వున్నాయని ఆరా తీశారు.ప్రతి పోలింగ్ లొకేషన్ లో ఒకటి లేదా రెండు వీల్ చైర్ తప్పక ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియుగించుకొనెలా అవగాహన కల్పించాలని (స్వీప్ )నోడల్ అధికారిణి ఆదేశించారు. ముఖ్యంగా గత ఎన్నికలలో పోలింగ్ శాతం తక్కువ ఎక్కడ నమోదుఅయిందో అక్కడ ప్రత్యేక శ్రద్ద తీసుకొని ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కల్పించాలని (స్వీప్) అధికారులను ఆదేశించారు. నార్మల్, క్రిటికల్, వల్నరబిలిటి, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే తమకు రిపోర్టు పంపాలన్నారు. ఎన్నికల అధికారులు ప్రణాళికాబద్ధంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు చూసుకొని మీకు కేటాయించిన రూటు, పోలింగ్ స్టేషన్ లను ముందస్తుగా పరిశీలించాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాలన్నారు. మార్చిలో 10 వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా ఎన్నికల ట్రైనింగ్ సెంటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యా శాఖ అధికారులు చూసుకోవాల న్నారు. జిల్లాలోని సరిహద్దుల్లో నలుమూలల చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కడప, జమ్మలమడుగు,బద్వేల్,పులివెందుల మధుసూధన్, శ్రీనివాసులు,వెంకట రమణ,వెంకటేశం,కలెక్టరేట్ ఓఎస్డీ రఘునాథ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి,బిసి కార్పొరేషన్ ఈడి డా. బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఈవో రాఘవరెడ్డి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి,జడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, ఐసిడిసి అధికారి శ్రీలక్ష్మి, నోడల్ అధికారు లు, పోలీస్ అధికారులు, సిపిఓ వెంకటరావు,ఎన్.ఐ.సి డిఐఓ విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు..

# పులివెందుల అభివృద్ధి పురోగమనమా...తీరోగమనమ

**(మొదటి పేజీ తరువాయి)**ప్రాంతాల్లో 2019 నాటికి 110 కోట్లతో హిమకుంట్ల నుండి పాలగిరి గ్రామం వరకు మొగమూరు నది పరివాహ ప్రాంతంలో చేపట్టినటువంటి అభివృద్ధి పనులను నాలుగున్నర సంవత్సర కాలవ్యవధిలో కేవలం అరకొర పనులు మాత్రమే పూర్తిచేసి, బిల్లులు చేసుకుంటున్నారని ఇదేనా నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపిస్తున్నటువంటి శ్రద్ధ ఇదేనా అని వారు ప్రశ్నించారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అందించినటువంటి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 20014 కిలోమీటర్ల మేరకు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించవలసినటువంటి రహదారులను ప్రభుత్వం అశ్రద్ధ చూపిస్తూ కేవలం రెండు కిలోమీటర్లు కూడా పూర్తి చేసినటువంటి దాఖలాలు లేవు అని ఇది నియోజకవర్గ దుస్థితి అని, మైక్రో ఇరిగేషన్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించి రైతాంగాన్ని ఆదుకుంటాము అన్న ప్రభుత్వం కనీసం లింగాల బ్రాంచ్ కెనాల్ పులివెందుల బ్రాంచ్ కెనాల్ ద్వారా ఒక ఎకరాకు కూడా నీరు అందించినటువంటి పాపాన కూడా పోలేదని, అదేవిధంగా గతంలో నీరు చెట్టు పథకం కింద టిడిపి ప్రభుత్వం చేసినటువంటి పనులను రైతాంగం తమ గ్రామ పరిధిలో మట్టి తోలుకోవడం వంటి పనులను కూడా ప్రభుత్వం ఖాతాలో వేసుకొని నిధులు దుర్వినియోగం చేయడం జరిగిందని, పులివెందుల నియోజకవర్గ పరిధిలో మరియు పాడ పరిధిలో ఏఏ పనులకు ఎంత ఎంత ఖర్చు పెట్టారో తెలియజేయాలన్న విజ్ఞప్తిని ఒక శాసనమండలి సభ్యులుగా అడిగినప్పటికీ సమాధానం ఇవ్వలేని పరిస్థితిలలో జిల్లా కలెక్టర్ మరియు పాడా అధికారులు ఉన్నారని, ప్రభుత్వ లేఔట్లకు హంగులు చేకూర్చి వాటిని కూడా పాడ అభివృద్ధి పనుల ఖాతాల్లో వేసుకున్నటువంటి పరిస్థితులు ఉన్నాయని, మొగమురు నది పరివాహక ప్రాంత అభివృద్ధికి సంబంధించి పలుమార్లు అధికారుల దృష్టికి జడ్పీ సమావేశాల్లోనూ మరియు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ కాంట్రాక్టర్లకు జరిమానాల విధించారు తప్పితే అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం నేటికీ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రాంత వ్యక్తి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెంది అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి అన్న ఆలోచనలతో ఎన్నుకుంటే ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి జరగకపోవడానికి కారణం ఏమిటో ముఖ్యమంత్రి తెలియజేయాలని, పులివెందుల ప్రాంత అభివృద్ధిపై ప్రతి మంగళవారం సమీక్షించే కలెక్టర్ దృష్టికి ఇలాంటి అరకొర పనులు వారి దృష్టికి వెళ్లాయో లేదో అర్థం కావడం లేదని అన్నారు. పులివెందుల సుందరీకరణ పై కూడా ప్రజలు అనేక అభ్యంతరాలు తెలుపుతున్నప్పటికీ రోజుకొక నమూనాతో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడం తప్ప సుందరీ కరణ పై వారికి ఎలాంటి అవగాహన లేదు అని, నాలుగున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటికీ పులివెందుల సుందరీకరణ పనులు అరకొర గానే కొనసాగుతున్నాయని మరో 30 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగితే తప్ప ఇటువంటి అభివృద్ధి పనులు పూర్తయ్యే దాఖలాలు కనిపించడం లేదని, కనీసం ఇప్పటికైనా అభివృద్ధి పనులపై అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని చిత్తశుద్ధితో పనిచేసే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పలులు నిర్వహించి పూర్తి చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# రిజిస్ట్రేషన్లను వెంటనే ప్రారంభించాలి

**(మొదటి పేజీ తరువాయి)**వచ్చిన గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. భూ పరిపాలన శాఖ నుంచి నేడే రిజిస్ట్రేషన్ శాఖకు జగనన్న లేఔట్ లో స్థలాలు పొందిన అర్హులైన లబ్ధిదారుల డేటా పంపడం జరుగుతుందన్నారు. ఆ డేటా వివరాలను గ్రామ వార్డు సచివాలయాలకు రిజిస్ట్రేషన్ శాఖ వెంటనే పంపించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల ప్రజలు ఇకపై ఆస్తుల రిజిస్ట్రేషన్లను తమ సచివాలయాల్లోనే సులభంగా చేసుకోనే వెసులుబాటు కలుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ల అంశాన్ని కలెక్టర్లు ప్రాధాన్యతగా తీసుకొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 68 వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరందరికీ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ నెల 30న మంగళవారం ప్రతి సచివాలయంలో కనీసం ఒక్క టెస్ట్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. జగనన్న లేఔట్ లో ఇంటి స్థలం పట్టా పొందిన లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శి, విఆర్వోలు రేపటి నుంచి ఆయా సచివాలయాలకు మొబిలైజ్ చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ నా పుట్టినిల్లు సేవ చేయడానికి వచ్చా..



**(మొదటి పేజీ తరువాయి)**పార్టీకి నేను చేసిన సేవలు గుర్తుకు లేవు నా మీద స్టోరీలు అల్లుతున్నారు రోజుకో జోకర్ ను తెస్తున్నారు, నా మీద బురద చల్లుతున్నారన్నారు, నిన్న ఒక జోకర్ తో ప్రణబ్ ముఖర్జీ చెప్పాడట జగన్ జైల్లో ఉన్నప్పుడు నా భర్త అనిల్ సోనియా ను కలిశారట జగన్ ను బయటకు రానివ్వద్దు అని లాబియింగ్ చేశామట ఇప్పుడు చెప్పడానికి ప్రణబ్ లేడు ఒక పెద్ద మనిషి పేరును కూడా మీరు వదలడం లేదు మీ కుట్రలకు అంతే లేదు అన్నారు, నాకు పదవి ఆకాంక్ష ఉంటే నాన్న ను అడిగి తీసుకోనా, వైసీపీ లో నైనా పదవి తీసుకోనా, పదవి ఆకాంక్ష ఉంటే మీకోసం నేను ఎందుకు మాట్లాడుత, అనిల్ , భారతి రెడ్డి తో కలిసి సోనియా వద్దకు వెళ్ళారు, భారతి కి తెలియకుండా సోనియా ను అడిగారా, భారతి రెడ్డి లేనప్పుడు అడిగారా కనీసం ప్రణబ్ ముఖర్జీ కూడా ఎక్కడ చెప్పినట్లు రికార్డ్ కూడా లేదు, తెలంగాణ లో నాతో కలిసి పని చేసిన వాళ్లకు సాక్షి సంస్థ ఫోన్లు చేస్తుంది, నాపై వ్యతిరేకంగా మాట్లాడాలని అడుగుతున్నారు, ఇదే సాక్షి సంస్థలో నాకు బాగం ఉంది, సగం భాగం ఇచ్చారు వైఎస్సార్ సగం భాగం ఉన్న నాపై నా సంస్థ బురద చల్లుతుంది అన్నారు. నేను ప్రజల సమస్యల మీద మాట్లాడుతున్న హామీల వైఫల్యాల మీద మాట్లాడుతున్న విలువలు , విశ్వసనీయత లేకుండా దిగజారుతున్నారన్నారు, ఎవరెంత నిందలు వేసినా నేను వైఎస్ షర్మిలా రెడ్డినే, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే ఇక్కడకు వచ్చా ప్రత్యేక హొదా వచ్చే వరకు. ఇక్కడ నుంచి కదల, పోలవరం వచ్చే వరకు కదలను అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సభ్యులు రాష్ట్ర నాయకులు, మాజీ కేంద్ర మంత్రులు, రాష్ట్రమాజీ మంత్రులు మహిళనాయకురాలు తదితరులు పాల్గొన్నారు..

# నేడు అనంత రాజుపేటలో మెగా ఉచిత వైద్య శిబిరం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** మండలం అనంత రాజుపేట స్థానిక ఎంపిటీసి బండారు మల్లికార్జున ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్ చిన్నబడి నందు రక రకాలు వ్యాధులు కు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మండలంలోని అందరూ స్వద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడును.ఈ వైద్యాన్ని కరుణామయి చారిటబుల్ హాస్పిటల్ ద్వారా చికిత్స అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి చైతన్య కుమార్ రెడ్డి, డాక్టర్ పి అశ్విన్ కుమార్, డాక్టర్ ఆర్వియస్ కృష్ణ కుమార్,ఎ ప్రభాకర్ రెడ్డి ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**నందలూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, పౌష్టికాహార ఆవశ్యకత గురించి తెలుసుకోవాలని ప్రభుత్వ వైద్యులు కార్తీక్ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఐదవ రోజు ప్రత్యేక శిబిరం లో భాగం గా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యకర్తల కు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, నివారణ చర్యలు గూర్చి అవగాహనా సదస్సు ఎన్ ఎస్ ఎస్పి.వో. డా. పెద్దిరెడ్డి నీలవేణి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ టైఫాయిడ్, జలుబు, జ్వరం, కామెర్లు మొదలగు వ్యాధులు నివారణ చర్యలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిమియా, అధ్యాపకులు సురేష్, సమత, వసంత్, శైలజ, ఆదిలక్మి, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాన్ని ఆదుకుంటాను : బిజెపి నాయకులు జై భరత్ రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**ఓబులు వారిపల్లి మండలం ముక్కావారి పల్లి పంచాయతీలోని అరుంధతి వాడకు చెందిన బొమ్మవరం నాగేంద్ర వయసు 28 గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి ఉండడంతో ఆయన భౌతిక కాయానికి బిజెపి నాయకులు జై భరత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భం గా మాట్లాడుతూ చిన్నవయసులో మృతివాత పడడంతో వారి కుటుంబం దుఃఖంలో ఉంది ఆ కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు ఐదు రోజుల పాటు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు.క్వాంటమ్ కంప్యూటింగ్ అండ్ ఇట్స్ రెవల్యూషనరీ అప్లికేషన్ అను అంశంపై అనంతపురంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం మరియు మిట్స్ కళాశాల వారు సంయుక్తంగా జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సూపర్ ఫాస్ట్ క్వాంటమ్ ప్రాసెసర్ ను డెవలప్ చేసింది ప్రముఖ ఐబిఎం కంపెనీ అని,వరల్డ్లో ఏ ప్రాసెసర్తో పోల్చుకున్నా ఇది అతిపెద్ద క్విట్ కౌంట్ కలిగి ఉందన్నారు.ఇందులో ముఖ్యమైంది క్వాంటమ్ బిట్స్ అని,ప్రతి కంప్యూటర్ జీరో మరియు ఒకటిపై ఆధారపడి పనిచేస్తాయని,అదేవిధంగా క్వాంటమ్ బిట్స్ అంటే క్లాసిక్ కంప్యూటింగ్లో టాస్కల నిర్వహణకు ప్రాసెసర్లు ఒకటి,జీరో(బిట్స్)పై ఆధారపడి ఉంటాయని అయితే,క్వాంటమ్ కంప్యూటిరింగ్లో క్విట్స్ ఒకే సమయంలో ఒకటి,జీరోతో పాటు ఒకటిని సూచిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,కో-ఆర్డినేటర్ డాక్టర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అనాథ బాలల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని,నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా శిక్షలు అనుభవించక తప్పదని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎన్.చంద్రకళా రెడ్డి పేర్కొన్నారు.మదనపల్లి పట్టణంలోని చైతన్య సర్వీస్ సొసైటీలోని పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తుండడంతో చిన్నారులు,సంస్థ నిర్వాహకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు.ఈ నిరసనకు సోమవారం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ స్టేట్ జనరల్ సెక్రటరీ నడిమింటి చంద్రకళా రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ నాయకుల అండతో కబ్జాదారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని,కొండలు,చెరువులను యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారన్నారు. చివరకు అనాథ పిల్లలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయడం దుర్మార్గమన్నారు.అసలు సమాజంలో ఇటువంటి దురాగతాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ,సమానత్వం,హక్కులను కల్పించిందన్నారు. వాటిని భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా స్థానిక రెవెన్యూ అధికారులు చైతన్య సర్వీస్ సొసైటీకి కేటాయించిన భూమిని కబ్జాదారుల నుండి కాపాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారులకు న్యాయం జరిగే వరకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ తరపున పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ వాణి,బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు,చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారులు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బీటెక్ రవికి వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల ప్రజలు సంక్షోభం కోరుకోలేదు సంక్షేమం,అభివృద్ధి,ఉద్యోగ అవకాశాల కోరుకుంటున్నార ని బాబు వస్తే అవన్నీ నెరవేర్చే విధంగా చూస్తామని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. వాటిలో భాగంగా సోమవారం పులివెందుల మున్సిపాలిటీలో పుల్లారెడ్డి పక్క వీది నుండి లింగ బలిజ వీది బయమ్మ తోట సి ఎన్ పురం అహెూబిలపురం లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి వారి సతీమణి లతా రెడ్డి టీడీపీ -జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు



వివరించడంజరిగింది.ఈకార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి నల్లగారి భాస్కర్ రెడ్డి కొరియర్ ప్రసాద్ నాగరాజు కాసిం మరియు అ కాలనీలోని నాయకులు కార్యకర్తలు మరియు పులివెందుల మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపిలోకి పలువురి చేరిక



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ 18 వ వార్డుకు చెందిన కామనూరు శ్రీనివాసులు ప్రముఖ న్యాయవాది తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గౌరవనీయులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి బాబు మరియు మున్సిపాలిటీ కౌన్సిలర్స్, తెదేపా నాయకులు కార్యకర్తలు మరియు జనసేన నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఉపకార వేతనాలు దరఖాస్తు చేసుకోండి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ధార్మికరత్న స్వర్గీయ కేసీ.పుల్లయ్య స్మారకార్థం ప్రొద్దుటూరు కేసి పుల్లయ్య ఫౌండేషన్ వారు ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థికసహాయం చేసేందుకు ఉపకారవేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటన విడుదల చేశారని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ , డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్, బిఈడీ,ఎంబీఏ, పాలిటెక్నిక్ తదితర కోర్సులలో ఈవిద్యాసం వత్సరం చదువుకుంటున్న విద్యార్థులు ఈ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అన్ని వివరములతో వెబ్ సైట్ లో ఫిబ్రవరి10 లోగా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9247339815 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# సుధా అభ్యర్థిత్వాన్ని బలపరిచే ప్రసక్తే లేదు

**-అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిని ప్రకటించాలి**

**-ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ ఇవ్వాలన్న ఎమ్మెల్సీ అనుమతి కోరాల్సిందేనా**

**-వైఎస్ఆర్సిపి కాశినాయన మండల అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి**

**పోరుమామిళ్ల, మేజర్న్యూస్:** వైఎస్ఆర్సిపి కాశి నాయన మండల అధ్యక్షుడు నల్లేరు విశ్వనాథరెడ్డి పోరుమామిళ్ల మండలం కాల్వకట్ట సమీపంలో ఆయన తోట వద్ద అతని అనుచరులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.బద్వేల్ నియోజకవర్గం లోని కాశీనాయన కలసపాడు, పోరుమామిళ్ల, బి కోడూరు, అట్లూరు మండలాలలోని మండల అధ్యక్షులు, 24 మంది సర్పంచులు, 20 మంది ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి వారి అనుచరులు అనుసరిస్తున్న తీరుకు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు విసిగి పోయారన్నారు. గత 14 సంవత్సరాల నుండి ఎమ్మెల్సీ నిర్వాకంతో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మేము చెప్పలేనంత ఇబ్బందులు పడ్డామన్నారు. ఈనెల 17వ తేదీన పార్టీ రాష్ట్ర పెద్దలు సజ్జల రామకృష్ణారెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి లు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ని అలాగే మమ్ములను పిలిచి నియోజకవర్గంలోని వాస్త పరిస్థితులను తెలియజేసి బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్పు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిని ప్రకటించి అందరిని కలుపుకుని పోయి వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేద్దామని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మరియు బద్వేల్ ఎమ్మెల్యే ఇరువురు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి 2024 లో బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుదా ను ప్రకటించారని , వారు వారి అనుచరుల ద్వారా ప్రకటించుకోవడం ఎంతవరకు సబబు అన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కు పార్టీ ఏమైనా పర్వాలేదు, పార్టీ ఓడిపోయిన గాని తన పంతం నెగ్గాలనే భావన కనిపిస్తుందే తప్ప అందరిని కలుపుకో పోవాలని ఆలోచన ఏమాత్రం లేదని, అలాగే ఆయన ఇన్చార్జి పదవికి డోకా లేదని, ఎమ్మెల్సీ పదవికి ఎక్కడికి పోదనే ధీమాతో ఉన్నారన్నారు. అలాగే నియోజకవర్గంలోని నాయకులతో కార్యకర్తలతో చర్చించి భవిష్యత్తు కార్యచరణ ను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.



# మృతిని ధహన సంస్కారాలకి 20 వేలు ఆర్థిక సహాయం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఆదివారం రాత్రి చిన్నఒరుంపాడు క్రాస్ లో ఉన్న పద్మశాలి కాలనీవాసి అయిన బోగా రామసుబ్బయ్య అకస్మాత్తుగా మృతి చెందాడు.ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ధహన సంస్కారాలకి 20,000వేల రూపాయలు ఆర్థిక సహాయంగా ,ముక్కా రుపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కా రుపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న ఓరుంపాడు సర్పంచ్ గద్దెసిద్ధమ్మ కుమారుడు గద్దె పెంచాలయ్య, ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్, జింక అశోక్ కుమార్,వేమన రవీంద్ర, కోటి వెంకటేశ్,కవుటూరు గజేంద్ర తది తరులు పాల్గొన్నారు.



# అన్నదానం నిర్వహించిన మెగా అభిమానులు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవికి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించిన సందర్భంగా, సోమవారం ప్రొద్దుటూరు పద్మభూషణ్, పద్మ విభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో వాత్సల్య అనాథ ఆశ్రమమందు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బుల్లితెర నటుడు దావుద్ పాల్గొని మాట్లాడుతూ పద్మభూషణ్, పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఇంకా ఎన్నో శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అభిమానులుగా పలు సేవా కార్యక్రమాలలో తాము భాగస్వాములం అవుతున్నామని వివరించారు. అలాగే పట్టణ అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ 10 లక్షల పైన బ్లడ్ క్యాంప్స్ కొన్ని వేల నేత్రాలు సేకరణ వేల మందికి కంటిచూపు తెప్పించిన పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి భారతరత్న అవార్డు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మెగా అభిమానులు మణి, షరీఫ్ (టైర్లు), రామారావు, చంద్రధర్, జిలానీ బాష చెన్నా రంగా, భాషానెట్, మధు చిరు రాయల్, రాము, పాల్గొన్నారు.

## పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా జి రమణారెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పురపాలక సంఘం నూతన కమిషనర్ గా జి.రమణా రెడ్డి సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన కమిషనర్ నరసింహారెడ్డి బదిలీపై చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి బదిలీ కావడంతో ఆస్థానంలో అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న జి రమణారెడ్డి పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకుంటూ విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పురపాలక అభివృద్ధికి మున్సిపాలిటీ సిబ్బందిని సమన్వయ పరుచుకుంటూ పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## వ్యాపారులను మభ్యపెట్టేందుకే ఎమ్మెల్యే రాచమల్లు చర్యలు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కేవలం ప్రొద్దుటూరు వ్యాపారులను మభ్యపెట్టేందుకే ఎమ్మెల్యే రాచమల్లు చర్యలు వున్నాయని ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి మరోసారి ఎమ్మెల్యే కావాలని యోచిస్తున్నారని అన్నారు. ఆదివారం ఎంపి అవినాష్ రెడ్డి ప్రొద్దుటూరుకు వస్తే అభివృద్ధి చేసిన వాటి ప్రారంభోత్సవానికో, స్టీల్ ప్లాంట్ ప్రకటనకో, ప్రొద్దుటూరు లో పరిశ్రమల ఏర్పాటు కో వచ్చారని తాను అనుకున్నానని, కానీ కేవలం అసమ్మతి వర్గాన్ని బుజ్జగించేందుకేఅని స్పష్టమైందన్నారు. ప్రొద్దుటూరు వస్త్ర వ్యాపారులకు మద్దతుగా మాట్లాడిన ఎంపి,ఎమ్మెల్యే గతంలోషాపింగ్ మాల్ ఏర్పాటు సమయంలో ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేయలేదా, చేసి వుంటే అధికారం చేతిలో వున్న వైసీపీ వారికి తెలియదా అని ప్రశ్నించారు. ఆషాపింగ్ మాల్ ఏర్పాటు సమయంలో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంపి, ఎమ్మెల్యేనే వారు నిర్ణయించి ఆహ్వానపత్రికలు వేశారని, కేవలం ప్రొద్దుటూరు వ్యాపారుల కోరిక మేరకే ఎమ్మెల్యే రాచమల్లు కార్యక్రమానికి వెళ్లలేదని అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుందని శాంతి ప్రొద్దుటూరు ను నెలకొల్పుతానని వివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు ఇచ్చిన హామీల పై తాను పోలీసుల సమక్షంలో శివాలయం సర్కిల్‌లో చర్చకు సిద్ధమని తెలిపారు.

## అదుర్శ్యమైన భార్గవి వారి పిల్లలను గమ్యానికి చేర్చిన పోలీసులు



**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్న మండెం మండలంలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కృష్ణవేణి కుమార్తె అయినటువంటి భార్గవి తన ముగ్గురు పిల్లలతో అత్తగారింటి కొన్ని సమస్యల వల్ల ఆదర్శమై వెళ్ళి పోయిన వారిని పోలీసులు సోమవారం తీసుకొచ్చి నట్లు పోలీసులు తెలిపారు. బంధువులతో మనస్పర్థలు వచ్చినంత మాత్రాన ఇంటి నుండి వెళ్లిపోవడం పద్ధతి కాదని వాటిని భర్త ద్వారా అయినా పెద్ద మనుషుల ద్వారా అయినా లేక పోలీస్ స్టేషన్ ద్వారా పరిష్కరించుకోవాలి కానీ ఇలా చేయడం పద్ధతి కాదని ఎస్ఐ రమేష్ బాబు ఆమెను మందలించడం జరిగింది. తల్లి అయినటువంటి కృష్ణవేణి కూతురు సమాచారం తెలిసి కూడా తెలియ జేయడం కాకుండా ఆమె ఎక్కడున్నది తెలిసి కూడా హెూల్సేండ్ల కేసు పెట్టడం పద్ధతి కాదని పోలీసులు ఆమెను మందలించి ఇరువురిని ఇంటికి పంపడం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

## సింహాద్రిపురం టు ముదిగుబ్బ బస్సు సౌకర్యం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో ఎంపీడీవో ఆఫీస్ లో రెండు నెలల క్రితం జరిగిన మండల మీటింగ్ లో ఈ గ్రామాల లు బస్సు కావాలని అడగగా ఈ విషయం కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డికి తెలుపగా ఎంపీ అవినాష్ రెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి సోమవారం ప్రజల సౌకర్యార్థం సింహాద్రిపురం నుండి వెల్లిదండ్ల, తాతి రెడ్డిపల్లి, కోమన్నోతల, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, దొరిగిల్లు, ముదిగుబ్బ కు బస్సు వేయబడిందని డిపో మేనేజర్. తెలిపారు ఉదయం 9 గంటలకు సింహాద్రిపురం బయలుదేరి 11 గంటలకు బస్సు చేరవచ్చు అని ఆయన తెలిపారు. సింహాద్రిపురం నుండి ముదిగుబ్బ కు బస్సు చార్జీ 80 రూపాయలని డిపో మేనేజర్ తెలిపారు. ఆ గ్రామాల ప్రజలు బస్సు కు పూలదండ వేసి టెంకాయ కొట్టి బస్సులో ఉన్న ప్యాసింజర్లకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ రూటుగా బస్సు వస్తున్నందున మాకు ఎంతో సంతోషం ఉందని హర్షం వ్యక్తం చేశారు అలాగే ఆదివారం సోమవారం ఆ రెండు రోజులు అంబకపల్లి గ్రామానికి అవధూత ఆవుల స్వామి దర్శనానికి వెళ్ళవచ్చని ఇలా బస్సు వెళితే చాలా బాగుంటుంది అని ఆ గ్రామాల ప్రజలువిన్నపిస్తున్నారు.




# టిడిపి నాయకులు మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు

**-పులివెందులలో ఎవరు అభివృద్ధి చేసారో చిన్న పిల్లాడిని అడిగిన చెబుతారన్నారు.**

**-రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల టిడిపి నాయకులు బీటెక్ రవి,రాంగోపాల్ రెడ్డిలు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని రాష్ట్ర సివిల్ సప్లైడైరెక్టర్ హల్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లు పులివెందుల ప్రజల కోసం ,ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తున్నారన్నారు. వారు ఎంతో చిత్తశుద్ధితో వందల కోట్లతో ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గడచిన 4 ఏళ్లలో పులివెందులలో జరిగిన అభివృద్ధి వీరికి కనిపించ లేదా అని ప్రశ్నించారు. మా పార్టీ కార్యకర్తల గురించి మాట్లాడుతున్న బీటెక్ రవి ముందు వారి పార్టీ గురించి తెలుసుకోవాలన్నారు. టిడిపి హయంలో ఏనాడైనా వీరు ఒక్క రూపాయి అన్న పులివెందుల అభివృద్ధి కోసం



వారి నాయకుడి నుంచి తెచ్చారా అన్నారు. కేవలం తమ ఉనికి కోసం ప్రకటనలు ఇవ్వడం మానుకోవలన్నారు. పులివెందులలో ఎవరు అభివృద్ధి చేసారో చిన్న పిల్లాడిని అడిగిన చెబుతారన్నారు. జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేని ఈ నాయకులు ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యకర్తల కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటువారి బాగోగుల కోసం వైఎస్ కుటుంబం పరితపిస్తున్నారన్నారు. వారి కోసం పార్టీ తరుపున ఇప్పుడే కాదు ఎపుడైనా,అధికారం ఉన్నా లేకపోయినా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అంతే గాని మీ లాగా,మీ పార్టీ లాగా మభ్యపెట్టే మాటలు చెప్పి మోసం చేయలేదన్నారు. అసలు నీరు చెట్టు ద్వారా అక్రమంగా దోచుకుంది మీరే అన్నారు.. ఇప్పటికైనా టిడిపి నాయకులు తెలివి తెచ్చుకొని ప్రజలకోసం పనిచేయాలని హితవు పలికారు.

## ఆప్కాస్ ఉద్యోగస్తులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా హెల్త్ కార్డులు పంపిణీ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ ఉద్యోగస్తులకు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి చేతుల మీదుగా హెల్త్ కార్డులను అప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సిబ్బందికి హెల్త్ కార్డులు అందజేయడం సంతోషకరమన్నారు. ఈ హెల్త్ కార్డు ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఎటువంటి సమస్య అయినా నా దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నాగేంద్ర, రాళ్లపల్లి నరసింహులు, ఆరోగ్యశ్రీ శ్రీనివాసులు, ల్యాబ్ సుధాకర్, ప్రసాద్, మద్దిలేటి ఆప్కాస్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## లింగాల ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కృష్ణయ్య సోమవారం పదవి, భాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ , బదిలీ కాగా, ఈయన స్థానంలో లింగాల ఎస్ఐ గా కృష్ణయ్య పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా లింగాల ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని, అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

# హౌసింగ్ పథకంలో పెండింగ్ పనులను పూర్తిచేయాలి

**-అధికారులను ఆదేశించిన కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** కడప, పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల్లో పెండింగ్ లో ఉన్న హౌసింగ్ పనులను సంపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సభా భవన్ లో హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, వైద్యం, విద్య, ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, నాడు-నేడు పనుల పురోగతిపై.. జేసీ జి. గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డిఆర్వో గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడి కృష్ణయ్య లతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా.. జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను.. ఇప్పటికే మొదటి దశలో పూర్తి చేసి గృహ ప్రవేశాల లు కూడా చేయడం జరిగిందని.. అదే స్ఫూర్తితో మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తీ చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలన్నారు. 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సంబంధించి నివేదికల వివరాలు, క్యాంపులో సర్జరీల పెండింగ్, ఈ కేవైసీ పెండింగ్ మొదలైన అంశాలపై సమీక్షించారు. వారాంతపు ప్రగతిలో వెనుకబడిన ఎంపిడివోలపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల అక్నాలడ్జ్మెంట్ డేటా పై సమీక్ష నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే.. పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు, ప్రయారిటీ బిల్డింగుల పెండెన్సీ, కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ పథకం అమలు తీరు తదితర అంశాలపై సమీక్షించారు.




రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా.. విద్య, వైద్యం, పోషకాహారం, మహిళా శిశు అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంబంధిత శాఖలను పటిష్టం చేసి.. క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను సాధించేందుకు ఎంఎస్ఓలు, సిహెచ్ఓలు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో.. పోలింగా స్టేషన్ల వారీగా సమస్యలను క్లియర్ చేయాలని.. ఈ సమయంలో అయినా ఎన్నికల నిర్వహించేలా.. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సదుపాయాలను సంసిద్ధం చేయాలని.. తహశీల్దార్లను ఆదేశించారు. అలాగే.. ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళుతున్న అధికారులు. జిల్లా పేరు నిలబెట్టేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సీపల్ కమీషనర్లు, సిహెచ్ వోలు, ఎంఎస్ వోలు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని బెదిరించి లక్ష కోట్లు దోచుకున్న జగన్

**-జగన్ పాలన మరో 75రోజులే,**

**-మాట తప్పిన ఎమ్మెల్యే రాజకీయ సన్యాసం చేయాలి,**

**-మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి..**



**కమలాపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరిన కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి, సోమవారం కమలాపురంలోని తన పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఎంతో గొప్ప పాలన అందించాడని తండ్రి పేరు చెప్పి ఒక్క అవకాశం అంటూ అధికారాన్ని పొంది రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళాడని నాడు తండ్రిని బెదిరించి లక్ష కోట్లు జగన్మోహన్ రెడ్డి దోచుకున్నాడని ఇప్పుడు మళ్ళీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మరో లక్ష కోట్లు దోచుకున్నాడన్నారు. జగన్ పాలన మరో 75 రోజులేనని, టిడిపి-జనసేన కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని షర్మిల రాకతో వచ్చే ఎన్నికల్లో వైసీపికి ఒక్క సీటు కూడా దక్కదని హితవు పలికారు. కడప జిల్లాలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కన్ను పడిన ప్రతీదీ కబ్జా చేశాడన్నారు, కమలాపురంలో రైల్వే గేట్ నిర్మించిన తరువాతనే ఓట్లు అడుగుతానన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి 75రోజుల్లో పూర్తి చేయడానికి మంత్ర శక్తులు ఎమన్నా ఉన్నాయా అని ప్రశ్నించారు, ఎలాగూ బ్రిడ్జి కట్టలేదని ప్రజలు ఛీకొట్టక ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకొని దోచుకున్న వెయ్యి కోట్ల సొమ్మును, కబ్జాలు చేసిన భూములను చూసుకుంటూ గడపాలని విమర్శించారు. సర్వరాయసాగర్ ప్రాజెక్టులో నీళ్ళు ఉన్నా కాలువలు నిర్మించకపోవడంతో రైతులకు ఉపయోగపడలేదు కానీ, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చేపల చెరువుకు మాత్రమే ఉపయోగపడుతున్నాయన్నారు, సర్వరాయసాగర్ నీళ్ళు రైతులకు నిల్ చేపలకు ఫుల్ అని ఎద్దేవా చేశాడు. ఎమ్మెల్యే స్వలాభం కోసం కమలాపురం పంచాయతీని నగర పంచాయతీగా మార్చి పేద ప్రజలకు ఉపాధి పనులు లేకుండా వారి కడుపు కొట్టాడని అంతేకాకుండా రెండింతలు పన్నులు కట్టలేక పేదలు అల్లాడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అది చూడలేక చంద్రబాబునాయుడు అవసరం రాష్ట్రానికి ఉందని టిడిపిలో చేరానని వచ్చే ఎన్నికల్లో కడప లో మాధవి రెడ్డి, జమ్మలమడుగు భూపేష్ రెడ్డి, ప్రొద్దుటూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి లను అలాగే కమలాపురం నియోజకవర్గాల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. కమలాపురం నియోజకవర్గంలో రవీంద్రనాథ్ రెడ్డి, అవినాష్ రెడ్డి అయిన జగన్ రెడ్డి పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ గెలవడం జరుగుతుందన్నారు, రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీ వలన విసిగిపోయారని తెలిపారు, రాష్ట్ర మార్పు జరిగి రాష్ట్రం మళ్ళీ అభివృద్ధిలో ముందుకు నడచాలంటే మేధావి ఒక చంద్రబాబునాయుడు తోనే సాధ్యపడుతుందన్నారు,ఈ కార్యక్రమంలో వీర శివారెడ్డి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనరుగా సోమవారం వి.మల్లికార్జున బాధ్యతలు చేపట్టారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వెంకట. రమణయ్య బదిలీపై గుంతకల్లు కు వెళ్లగా, గుంతకల్లు నుండి మల్లికార్జున బదిలీపై ప్రొద్దుటూరు కు వచ్చారు. అనంతరం మునిసిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ మల్లికార్జునకు ఆమె అభినందనలు తెలిపారు. అలాగే మున్సిపల్ వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది నూతన కమిషనర్ కు స్వాగతం పలికారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలం లోని ఎంపీడీవో ఆఫీస్ నందు సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా లింగాల మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఉదయాన్నే సూర్యుడిలా సూర్య దినపత్రిక వార్తలు మా ముందుకు వస్తున్న సూర్య దినపత్రిక రిపోర్టర్ సాయినాథ్ రెడ్డి ఉదయాన్నే వార్తలు మాకు చేరవేస్తున్నారని ఎంపీడీవో సురేంద్ర అన్న తెలిపారు అలాగే సోమవారం సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకుని తమ విలువైన ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 32 వ వార్డు కౌన్సిలర్ మౌళి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఐదవ వరోజు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. వై . నాగెంద్రమ్మ ఆధ్వర్యంలో వైఎస్‌విఆర్‌ఎం కాలేజ్ విద్యార్థినిలు అయిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు దత్తత గ్రామమైన బ్రాహ్మణపల్లి నందు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు,అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో డాక్టర్ నిర్లక్ష్యంతో శిశువు మృతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**మదనపల్లిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా సోమవారం శిశువు మృతి చెందడంతో కలకలం రేపుతోంది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉండే బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కొత్త కోట మండలం, ఆలేటిపల్లికి చెందిన రఘునాథ్ భార్య అంజలి గర్భందాల్చిన రోజు నుంచి చికిత్స తీసుకుంటోంది. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ఉన్నా కూడా అదనంగా డబ్బులు తీసుకుని ప్రసవచికిత్స సరిగా చేయకపోవడంతో శిశువు చనిపోయిందని బాధితులు ఆరోపించారు.

## ఏపిసిఎస్సి డైరెక్టర్ గా షబ్బీర్ కొనసాగింపు

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ సంస్థ(ఏపిసిఎస్సి) డైరెక్టర్ గా షబ్బీర్ వలీ కొనసాగింపు. ఈ మేరకు విజయవాడలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో నియామక కొనసాగింపు పత్రాన్ని ఆయన స్వీకరించారు. విలేకరుల మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు డైరెక్టర్ గా కొనసాగించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అందుకు కృషి చేసిన వేంపల్లె జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంకిత భావంతో ప్రజాసేవలో భాగస్వామ్యం అవుతానని, ఈ పదవి బాధ్యతలు మళ్లీ కొనసాగింపు నైపథ్యంలో ప్రజలకు చేరువై ఎప్పటికప్పుడు కృషి చేస్తానన్నారు.



## సోషల్ ఆడిట్ ఓపెన్ పోరానికి సర్వం సిద్ధం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల తీరుతున్నలను ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి సోషల్ ఎడిట్ చేయించడం జరుగుతుంది అందు%ఎ%లో భాగంగానే చెప్పేది మండలంలో గత పది రోజుల నుండి ఎస్ఆర్పి చంద్రమోహన్ అధ్యక్షతన ప్రత్యేక టీం మండలంలో ప్రతి పంచాయతీలో డోర్ టు డోర్ వెళ్లి ఉపాధి హామీ కార్డు హోల్డర్లను కలిసి సోషల్ ఆడిట్ విజయవంతంగా పూర్తి అయిందని ఫన్నీ పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటుచేసి సంబంధిత వివరాలు గ్రామ సభలో చర్చించడం జరిగిందని 30వ తేదీ చిట్వేలి మండలం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో సోషల్ ఆడిట్ ఓపెన్ ఫారం ఉంటుందని ఎస్ఆర్పి చంద్రమోహన్ తెలియజేశారు

## మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ మహిళలకు ప్రాధాన్యత




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లో గిరిజమ్మ వీధి లోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ స్కిల్ నందు మగ్గం వర్క్ ఉచిత శిక్షణ మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు, ఉచిత శిక్షణ పొందుతున్న మహిళలకు కే పార్థసారధి మిత్రుడు సిద్ధార్థ జ్ఞాపకార్థం మగ్గం మెటీరియల్ కిట్టును సోమవారం స్థానిక ఉప సర్పంచ్ శివ సాయి, జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ ఆధ్వర్యంలో మహిళలందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు రాజా గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ నిర్వాహకుడు కే పార్థసారథి మహిళలు తది తరులు పాల్గొన్నారు.

## వెల్లాల ఆలయ కమిటీకి నోటిఫికేషన్ జారీ

**రాజుపాలెంమేజర్ న్యూస్:** పురాతన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ, శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయాల నూతన ఆలయ పాలకమండలి కమిటీ ఏర్పాటుకు ప్రకటన జారీ చేసినట్లు దేవస్థానం ఈవో బి.వి నరసయ్య తెలిపారు. ఈ మేరకు కర్నూల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ వెల్లాల దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు.. ఆసక్తిగల భక్తులు 20 రోజులు లోపల ఉప కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఏవైనా సమాచారం కావాలంటే వెల్లాల ఈవో కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలిపారు..

## పార్థివ దేహానికి నివాళులర్పించిన పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో గంగాధర్ నెల్లూరు గ్రామానికి చెందిన పి.యస్ మనోహర్ నాయుడు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆదివారం తుది శ్వాస విడిచారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు,దళిత నాయకులు కూని చంద్రయ్య, దినేష్ నాయుడు, హరి, మండలాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు సోమవారం మండలంలోని మోరగుడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం కష్టపడి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా మనందరం చేసుకుంటే మరొకసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అన్నారు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలను అన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రజలకు అందిస్తున్నారని అటువంటి ముఖ్యమంత్రిని మనము ఎప్పుడు చూడలేమని అన్నారు సంక్షేమ పథకాల పేరుతో చేనేతలకు ఆటో కార్మికులకు ప్రతి ఒక్కరికి నగదు సంవత్సరానికి జమ చేయడం జరుగుతుందని తెలిపారు గడపగడపలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రవజీల సమస్యలను తెలుసుకుంటూ మరొకసారి అవకాశం కల్పించి గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అష్టకళాభివృద్ధి చైర్ పర్సన్ విజయలక్ష్మి బడి గింజల చంద్రమౌళి రమేష్ వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కడప మేజర్ న్యూస్:** ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాగట విజయ శేఖర్ వర్గం ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప నగర అధ్యక్షులు చెంచుల దేవిడ సత్యరాజు అధ్యక్షతన కడప కలెక్టర్ భవన్లో కలెక్టర్ విజయ రామరాజు ఐఏఎస్ చేతుల మీదుగా ఏపీ మాల మహానాడు నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్, అలాగే ముఖ్య కార్యనిర్వాహకులు రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరి సురేష్ హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, వైయస్సార్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు పందిటి శ్రీనివాసులు, నగర మహిళా అధ్యక్షురాలు శిరీష, బీసీ నాయకులు భాస్కర్,లీగల్ అడ్వైజర్ ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగృహాల కోసం కేటాయించిన స్థలంపై కబ్జాదారుల కన్ను

**- అడ్డుకున్న లబ్ధిదారులు, కోర్టు పరిధిలో వుందని బోర్డు ఏర్పాటు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కోర్టు పరిధిలో ఉన్న బలిజల పక్కా గృహాల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమించడానికి కొంతమంది వ్యక్తులు చేసే ప్రయత్నాన్ని అధికార ఆదేశాలతో బోర్డు నాటి అడ్డుకోవడం జరుగిందని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్ పేర్కొన్నారు. సోమవారం రాయల్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో బలిజ సంఘం నాయకులు వివాదస్పద స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాయల్ మాట్లాడుతూ సర్వే నంబర్ 552లో 8,9 లెటరులో 3 ఎకరాల 60 సెంట్ల స్థలాన్ని బలిజలు కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి పట్టాలు పొందడం జరిగిందని వెల్లడించారు. అయితే కొంత మంది వ్యక్తులు స్థలం కబ్జా ప్రయత్నాలలో భాగంగా తమకు కూడా హక్కు వుందని రావడంతో కోర్టును ఆశ్రయించడం జరిగిందని వివరించారు. స్థలం ఖాళీగా వుండటంతో భూ కబ్జాదారులు ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తూ అసలైన లబ్ధిదారులతో వాగ్వాదానికి దిగడంతో రాయల్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో బలిజ సంఘం నాయకులు అధికారులను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఆర్డీఓ,తహసీల్దారు సూచనల మేరకు వివాదాస్పద స్దలంలో బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతోందని,కోర్టు పరిధిలో వున్న స్థలాన్ని కొనుగోలు చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ సొసైటీ సభ్యులు,స్థల లబ్ధిదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్పెషల్ సర్వే ఆఫ్ యూత్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల వారు నిర్వహిస్తున్న ఎన్ఎస్-ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా 5వ రోజు బొజ్జ వారి పల్లె గ్రామంలో స్పెషల్ సర్వే ఆఫ్ యూత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారిక విద్య లేదా మరియు సాధారణ ఉద్యోగం లేని 15 సంవత్సరముల నుండి 29 సంవత్సరాల వయసు గల




కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే లక్ష్యం - శెట్టిపల్లె నాగిరెడ్డి

**మైదుకూరు మేజర్ న్యూస్:**మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు ప్రతి మహిళా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటూ లక్షాధికారి చేయడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ లక్ష్యమనిమైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సీపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక యాసిన్ కళ్యాణమండపంలో వైయస్సార్ ఆసరా 4వ విడత పంపిణీ కార్యక్రమం పాల్గని అందుకు సంబంధించిన చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి గారు మాట్లాడుతూ 45 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు వైయస్సార్ చేయూత ద్వారా రూ .75,000 రుణాలు అందించారన్నారు. 2014లో చంద్రబాబు రుణమాఫీ చేస్తామని మహిళల మోసగించారన్నారు. జగన్ మాత్రం తల్లిదండ్రులు కూడా చేయనటువంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి తల్లిదండ్రుల బాధ్యత అయినప్పటికీ జగన్ నెరవేరుస్తున్నారన్నారు. 762 సంఘాలకు సంబంధించి వైఎస్ఆర్ ఆసరా రూ.5.35 కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టి లక్ష్మమయ్య , ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు,వెలుగు సిసి లావణ్య,




ఏపిఎం వెంకటరమణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ మహబూబ్ బీ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మరియమ్మ , వైసిపి మండల నాయకులు రామ్మోహన్ రెడ్డి , నారాయణరెడ్డి, బాల నరసింహారెడ్డి, శాంతరాజు ,వెలుగు సీసీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 38వ ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయండి

**- దర్గాహ్ పీఠాధిపతి,ముతవల్లి కే.ఎస్.ఎస్.బీ నూర్ బాబా పిలుపు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, పుంగనూరు రోడ్డు,బసిని కొండ వద్ద గల బాబా అబ్దాల్ హుసేని దర్గాహ్ 38వ ఉరుసు మహొత్సవాలను జనవరి 30 నుండి ఫిబ్రవరి 1,2024 తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ఎమ్మిగనూరు ఫక్రి సదర్ చౌక్,బాబా ఫరీద్ దర్గాహ్ పీఠాధిపతి మరియు బాబా అబ్దాల్ హుసేని దర్గాహ్,ఫక్రీ అలా చౌక్ మేనేజర్,ముతవల్లి కే.ఎస్.ఎస్.బీ నూర్ బాబా పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం దర్గాహ్ మత పెద్దలతో కలిసి ఉరుసు మహొత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూర్ బాబా మాట్లాడుతూ గత 37 సంవత్సరాలపాటు దర్గా ఉరుసు మహొత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 30వ తేదీ మంగళవారం (నషాన్) అదేరోజు రాత్రి 8.30గంటలకు బాబా ఫరీద్ (ర.అ) అలం కుషాయి జెండా ప్రతిస్థాపన మరియు బండారు ఖాన నిర్వహించబడునన్నారు. 31వ తేదీ (బుధవారము) సాయంత్రం 6 గంటలకు బసినికొండ ఆస్థానం నుండి మదనపల్లె పట్టణము నందు ఫకీర్ల రాతీబులతో,భక్తులతో,మేళ తాళాలతో ఊరేగింపు జరిపి తిరిగి ఆస్తానాయే బసినికొండకు చేరునన్నారు. రాత్రి 9 గంటలకు గంధం ఎక్కించబడిన తరువాత



ఫాతెహాఖవ్వాలి పోటీ జరుగున న్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 1వ తేదీ (గురువారము) ఉరుసు ముగింపు కార్యక్రమము బాబా అబ్దాల్ హౌస్ ని (ర.అ) బండారుఖాన తెపా జరుగునని తహాలిల్ ఫాతెహాతోపాటు గొప్ప ఖవ్వాలి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ ఉరుసు మహొత్సవాలకు మదనపల్లి నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి ప్రజల అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు జాకీర్,షేక్ రియాజ్,జాఫర్ హుస్సేనీ,ఎడి ఖాదర్ వలి,షామీర్ బాషా,ఎడి మస్తాన్ పాల్గొన్నారు.

## టిడిపి ప్రొద్దుటూరుతో సహా చాలాచోట్ల అభ్యర్థును ఇంకా ఖరారు చేయలేదు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** టిడిపి ప్రొద్దుటూరు తో సహా చాలా చోట్ల అభ్యర్థును ఇంకా ఖరారు చేయలేదని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 2 రోజుల క్రితం కడప జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందకరమన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు, ప్రొద్దుటూరు ప్రజలు విసిగి పోయారని, ఈ క్రమంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని, ప్రొద్దుటూరు లో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరైనా గెలిచే అవకాశాలు వున్నాయని తెలుస్తోందన్నారు. కొన్ని నియోజకవర్గాలలో తప్ప చాలా వరకు బహు నాయకత్వం వున్న స్థానాల్లో టిడిపి అభ్యర్థులను ఇంకా ప్రకటించ లేదని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియోజకవర్గంలో ఆశావాహులతో సమావేశమై సంప్రదింపులు చేసే ఏకాభిప్రాయంతో టికెట్ ప్రకటిస్తుందని వివరించారు. కానీ ఇటీవల పార్టీలో చేరిన వీర శివారెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు టికెట్ ప్రవీణ్ కే అని, తాను గెలుపుకు కృషి చేస్తానని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. కావున కార్యకర్తలను గందరగోళానికి గురి చేసే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. కేవలం తనకు టికెట్ రాదనే అభద్రతా భావంతో ప్రవీణ్ పోస్టర్లు వేయించారని మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, అమీర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ గ్రూప్ యొక్క సఫల్తా కా రాస్తా

**-నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి**

**కడప మేజర్ న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి రాబోయే10వ తరగతి పరీక్షల్లో చక్కని ఫలితాన్ని సాధించడానికి జీవితంలో అత్యున్నతమైన ప్రమాణాలను అందుకోవడానికి విద్యార్థి స్థాయి చాలాప్రధానమైనదని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి అన్నారు.. సోమవారం నగర శివారులోని డిఎస్ఆర్ కళ్యాణ మండపం నందు నారాయణ పాఠశాలలు విద్యార్థులలో అకడమిక్ ఎక్సలెన్స్ జరిగింది. ఈ సందర్భంగా శరణి మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి అంకితమై వినూత్నమైన, స్ఫూర్తిదా యకమైన “సఫల్తా కా రాస్తా: రోడ్ టు సక్సెస్” యొక్క విజయవంతమైన రెండవ ఎడిషన్ను సగర్వంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కడప జిల్లాల ఎంజీఎం లు రాజు, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, నజీర్, కడప జిల్లాల ఆర్ ఐ లు రామకృష్ణ శర్మ, కిరణ్ కుమార్, మలికార్జున్,ఆర్ ఐ, హెడ్ నరేష్, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్ళు,ఇంచార్జ్ లు,ఏవో లు, అధ్యాపక బృందం పర్యవేక్షణలో అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించడం జరిగిందన్నారు..



## సెయింట్ జోసఫ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్




**మైదుకూరు మేజర్ న్యూస్:** విద్యార్థులను అభినందించిన సెయింట్ జోసఫ్ హైస్కూల్ ప్రిన్సిపల్ మేరీ బెర్త ఆరవ వైఫ కప్పు నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ వారి ఆధ్వర్యంలో మైదుకూరు సెయింట్ జోసఫ్ హై స్కూల్ క్రీడాకారుల ప్రతిభఈనెల 27 28వ తారీకులలో బెంగళూరులో వైఫ కప్పు వారు సిక్స్త్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ ఈ పోటీలకు మైదుకూరు ట్యాక్వాండో క్లబ్ మాస్టర్ జిలాని భాష గారి ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నుంచి క్రీడాకారులను తీసుకువెళ్లడం జరిగింది వీరికి లేడీ మాస్టర్ సాగిలి సాగర ఝాన్సీ ఉన్నారు. ఈ పోటీలలో అండర్ 30( కేజీ)విభాగంలో ముగ్గురు పాల్గొన్నారు. ఎన్.అక్షర ఎల్. భద్రినత్ వై. హర్షవర్ధన్ మరియు అండర్ 40( కేజీ) విభాగంలో ఇద్దరు పాల్గొన్నారు. ఎస్ వెంకట సంజయ్,%ూ%. రేహన్ పాల్గొన్నారు అలాగే అండర్ 50 కేజీ విభాగంలో ఇద్దరు ఎస్. రబ్బానీ, ఎస్. బ్లేస్సి పాల్గొనడం జరిగింది వీరికి కాచ్స్ గా బి వి బాలాజీ, చంద్రకాంత్, పిరయ్య గార్లు ఉన్నారు. ఈ పోటీలలో ఏడు మంది గాను నాలుగు బంగారు పథకాలు అలాగే రెండు వెండి బతకాలు అలాగే ఒకటి కంస పథకాలు సాధించారు. ఈ సందర్భంగా మాస్టర్ జిలాని భాష గారు మాట్లాడుతూ ఈ సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం మేరీ భేర్త గారికి ఈ పోటీలకు క్రీడాకారులని ప్రోత్సహించి పంపించినందుకు ధన్యవాదాలు తెలిపారు అలాగే క్రీడాకారుల తల్లిదండ్రులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుత కాలాన్ని బట్టి మహిళలకు ఈ టైక్వాండో మాస్టలార్ట్స్ నేర్చుకోవడం చాలా గొప్పదని వారన్నారు.

## నేడు దువ్వూరు కి డిప్యూటీ సీఎం అంజద్ భాష, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రాక

**దువ్వూరు, మేజర్ న్యూస్:** నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డి కలసి మండలంలోని పుల్లారెడ్డిపేట గ్రామంలోని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నూతన భవనంలను ప్రారంభోత్సవం చేయుదురు అని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల యాజమాన్యం తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా ఆసరా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన దువ్వూరులోని సి వి వి కళ్యాణ మండపం నందు మంగళవారము మధ్యాహ్నం మూడు గంటలకు నాలుగో విడత ఆసరా మెగా చెక్కును పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్ భాష ,శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపేలురెడ్డి, హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వెలుగు సిబ్బంది, వైయస్సార్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు హాజరుకావాలని ఎంపీపీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బోయినపల్లి వై జంక్షన్ వద్ద బైకును ఢీ కొన్న గుర్తుతెలియని లారీ. రాజంపేట మండలం గుండ్లూరు అన్నగారి పల్లెకు చెందిన ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం.చెందారు రాజంపేట రూరల్ పోలీస్ లు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

ఘనంగా భవ్యశ్రీ జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూనా ఈశ్వర్ రెడ్డి..

**వల్లూరు మేజర్ న్యూస్ :** సేవా దృక్పథం కలిగిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ రాగ బ్రహ్మయ్య చంద్రకళ ల కుమార్తె జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని బీచువారిపల్లి గ్రామంలో ఘనంగా భవ్యశ్రీ జన్మదిన వేడుకలను నిర్వహించారు, భవ్యశ్రీ జన్మదిన వేడుకలకు గ్రామస్తుల తో పాటు ముఖ్యఅతులుగా పాల్గొన్న శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆయన సతీమణి వేంకట లక్ష్మిదేవి, ట్రస్ట్ మెంబెర్ ముచ్చుమరి సుశీల లు, కేక్ కటింగ్ చేసిన భవ్యశ్రీ ని అందరూ ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి తండ్రి దీవెన ఆశీస్సులతో చక్కగా చదివి గొప్పగా ఎదగాలని ఆశీర్వదించారు, పుట్టుక దేవుడిచ్చిన వరం అయితే, పుట్టినరోజు నాడు వేడుకలు జరుపుతూ చక్కటి పద్ధతులు నేర్పించడం తల్లి తండ్రి ల బాధ్యత అన్నారు, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవ్యశ్రీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉంటూ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని ఆ దేవుని కోరుకుంటున్నామన్నారు.



# టిడిపి అభ్యర్థుల టికెట్ ప్రకటించే బాధ్యత చంద్రబాబుదే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** టిడిపి అభ్యర్థుల టికెట్ ప్రకటించే బాధ్యత చంద్రబాబుదే అని తెలుగు దేశం పార్టీ కడప పార్లమెంటరీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్నా క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పోటీ చేసే టిడిపి అభ్యర్థుల ఖరారు కేవలం చంద్రబాబే చేస్తారని, అచ్చెన్నాయుడు, లోకేష్ పోటీ ఎక్కడ చేయాలన్నా ఆయనదే నిర్ణయమని వివరించారు. అధిష్టానం ప్రకటించక మునుపే ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపి అభ్యర్థి అని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు తనతో పాటు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, మాజీ రాజుపాలెం ఎంపిపి మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు వి. ఎస్. ముక్తియార్, టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వున్నారని, వారిలో ఎవరికి టికెట్ ఇవ్వాలనే విషయంపై టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దే తుది నిర్ణయమని వివరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి బలంగా వుందని, కేవలం అభ్యర్థుల మార్పు వలనే ఓటమిపాలవుతోందని, అన్ని వర్గాల మద్దతు టిడిపి కే వుందన్నారు. కానీ ఇటీవల టిడిపి లో చేరిన కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కే టికెట్ కేటాయించిందని, తాను మద్దతిచ్చి గెలిపిస్తానని మాట్లాడటం సమంజసం కాదన్నారు. ప్రొద్దుటూరు టిడిపి టికెట్ ప్రవీణ్ కే అని తమకు ఎటువంటి సందేశాలు రాలేదని, ఇందులో నిజం లేదని స్పష్టం చేశారు. వీర శివారెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలే కానీ కార్యకర్తలను తప్పు దారి పట్టించడం సరి కాదన్నారు. ఈ విషయంలో వారిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పార్టీ అధిష్టానం ప్రొద్దుటూరు అభ్యర్థిని ప్రకటిస్తే అతని గెలుపుకు సమిష్టిగా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వి. ఎస్. ముక్తియార్, మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ బాష, గుర్రప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అంటే అంత అలుసా!







**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని కొన్ని కార్యాలయాలలో సమాచార హక్కు బోర్డులు కనపడకపోవడం సమాచార హక్కు చట్టం పట్ల ఆ కార్యాలయ సిబ్బందికి ఉన్న బాధ్యత ఇంతవరకు ఉందో అర్థం చేసుకోవచ్చు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ,ఉపాధి హామీ కార్యాలయ ఆవరణం, చిట్వేలి సచివాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు పూర్తిగా కనపడట్లేదు. ఎక్కువ భాగం గ్రామా సచివాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు తావిస్తుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో పారదర్శకత తీసుకురావాలని ఉద్దేశంతో సమాచార హక్కు చట్టాన్ని కల్పించడం జరిగింది కానీ చిట్వేలి మండల కొంతమంది అధికారులకు చట్టం ప్రాముఖ్యత తెలియకపోవడం బాధాకరమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఆయా కార్యాలయాలలో సమాచార హక్కు కోసం ఎవరికి దరఖాస్తు చేసుకుంటే సమాచారం ఇస్తారని ప్రజలకు కనిపించే విధంగా సూచిక బోర్డు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ప్రభుత్వ అధికారులపై ఉంది చిట్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఉన్నప్పటికీ కూడా అది ఎక్కడో ఒక మూల ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టం గుండెకాయ లాంటిది అంత ప్రాముఖ్యం కలిగిన సమాచార హక్కు చట్టం తెలియజేసి సూచిక బోర్డులను అధికారులు మూలన పడవేస్తున్నారు ప్రధాన ద్వారం వద్ద ప్రజలకు కనపడే విధంగా ప్రదర్శించాల్సిన బోర్డులను కార్యాలయాలలో ఒక మూలన పడేసి ఎవరికి కనపడకుండా పెట్టడం వల్ల దాని ప్రాధాన్యత ప్రజలకు తెలియకుండా పోతుంది అంతేకాకుండా సమాచారము అడిగిన వారికి కార్యాలయాలను వివిధ కారణాల చూపుతో సరైన సమాచారం ఇవ్వడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు సంబంధిత అధికారులను వివరణ అడగగా సమాచార హక్కు చట్టం బోర్డులను కచ్చితంగా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

### - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య




**మదనపల్లె మేజర్న్యూస్:**రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని మదనపల్లె మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య ఆటో,బస్సు,లారీ,క్యాబ్ డ్రైవర్లను కోరారు.ఏపీ ప్రభుత్వం రవాణా శాఖ ఆదేశాల మేరకు 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ను పురస్కరించుకుని ఎంవీఐ ఆధ్వర్యంలో మదనపల్లి ఆర్టీవో కార్యాలయం నందు సోమవారం డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాలు జనవరి 20 నుండి 19 ఫిబ్రవరి వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు జరుపుకుంటున్నామని,అయినా ప్రజల్లో మార్పు రాలేదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,టూ వీలర్ వాహనాల్లో ఇద్దరని మించి డ్రైవింగ్ చేయరాదని,ప్రాణం చాలా విలువైనదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నెమ్మదిగా డ్రైవింగ్ చేయాలన్నారు.కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని ఆయన సూచించారు.హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడపనని,సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపనని, మద్యం సేవించి వాహనం నడపనని,కారులో వెళ్ళినప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకుంటానని,రహదారి నియమాలను తప్పకుండా పాటిస్తానని,రోడ్డు ప్రమాద రహిత అన్నమయ్య జిల్లాగా,రోడ్డు ప్రమాద రహిత ఆంధ్ర రాష్ట్రంగా దిద్దడానికి రవాణా శాఖ వారికి నా వంతు సహకారాన్ని అందిస్తానని డ్రైవర్ల చేత ఎంవీఐ శివలింగయ్య ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయ సిబ్బంది,లారీ,ఆటో,క్యాబ్ డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ను విమర్శించడం పాపాల పెద్దిరెడ్డికి తగదు

**-టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను విమర్శించే హక్కు పాపాల పెద్దిరెడ్డికి ఎంత మాత్రం లేదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ధ్వజమెత్తారు.లి సోమవారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డి గురించి నాకు విద్యార్థి దశ నుంచే బాగా తెలుసునని చెప్పారు. 1978లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక మైనార్టీ నాయకుడి చేతిలో చిత్తుగా ఓడిపోయారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు విషయానికి వస్తే ఆయన విద్యార్థి దశ నుంచే నాయకుడుగా విజయాలు సాధిస్తూ వచ్చారని తెలిపారు. అటువంటి మా నాయకుడు పై పెద్దపెద్ద ఆరోపణలు చేస్తూ ప్రగల్భాలు పలకడం ఆయనకు ఎంత మాత్రం తగదని ఎద్దేవా చేశారు.లిజగన్మోహన్ రెడ్డి పాలనలో నీవు విజయం సాధించి మీ కుటుంబంలోని వారికే సీట్లు కేటాయించుకొని ఇసుక ,మైనింగ్ మాఫియాలను నిర్వహిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతూ పోలీసులను అడ్డబెట్టుకొని టిడిపి నాయకుల పై కేసులు బనాయిస్తూ సిగ్గులేని పాలన చేస్తున్నావని విమర్శించారు.లిలిదళితులను మైనార్టీలను విస్మరించి ఎదురు తిరిగిన వారిపై కేసులు బనాయిస్తూ అనేక రకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేస్తూ రాజకీయాలు కొనసాగిస్తున్నావని మీ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఇచ్చిన ప్రకటనతోనే నీబండారం అంతా తేటతెల్లమందని ఆరోపించారు. బెంగళూరులో లక్ష టిప్పర్ల ఇసుకను డంపింగ్ చేసుకొని కోట్ల రూపాయల దండుకుంటున్నావని ఆరోపించారు. ఆఖరుకు జాతీయ రహదారులు కూడా డైవర్ట్చేసి కోట్ల రూపాయలు దండుకున్నావని విమర్శించారు. తిరుపతిలో టీటీడీ వారి కన్నా ఎక్కువగా నువ్వే కళ్యాణ మండపాలు నిర్మించుకొని ఒక్కొక్క కళ్యాణ మండపానికి అత్యధిక రేట్లు లక్షల్లో వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.తాను కూడా కోడూరులో బత్యాల భవన్ పేరుతో కళ్యాణ మండపం నిర్మించానని దానిని పేద ప్రజల కు కేవలం 5000 రూపాయలకే ఇస్తున్నానని చెప్పారు. దమ్ముంటే నువ్వు కూడా నా మాదిరిగానే తక్కువ ధరలకు పేద ప్రజలు కోసం కళ్యాణ మండపాలు కట్టించాలని చెప్పారు.ఎన్టీ రామారావుకు నాదెండ్ల భాస్కరరావు ఎలా వెన్నుపోటు పొడిచాడు అదేవిధంగా నీవు కూడా జగన్కు వెన్నుపోటు పొడిచేందుకు రంగం సిద్ధం చేసుకుని జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడెప్పుడు జైలుకు పంపిస్తామని పథకాలు రచిస్తున్న నీకు త్వరలోనే మీ పార్టీ నాయకులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పంచాయతీరాజ్ మినిస్టర్గా ఉంటూ గ్రామపంచాయతీ ఖాతాలో నిధులను అప్పనంగా దోచుకొని మింగేసి ఖాతాలను ఖాళీ చేసిన ఘనత నీకే దక్కిందని తెలిపారు. నీ నియోజకవర్గంలో నీకు దిక్కు లేకుండా పోయేసరికి పక్కన ఉన్నటువంటి సత్యవేడు నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుంటూ పైగా నేను కుప్పంలో పోటీ చేస్తానని చెప్పడం చూస్తే హాస్యాస్పదంగా ఉందని ఏరోజైతే నీవు అంగళ్లలో అనవసరంగా రచ్చలు సృష్టించి పోలీసులు అడ్డం పెట్టుకొని టిడిపి నాయకులు పేద ప్రజల మీద కేసులు బనాయించి వారిని ఇబ్బంది పెట్టావో ఆరోజే నీ నియోజకవర్గ ప్రజలు నిన్ను చిత్తుచిత్తుగా ఓడించేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్చార్జి, స్టాఫ్ రిపోర్టర్గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## వైకాపాను నమ్ముకొని ఉంటే మాకు అన్యాయమే జరుగుతుంది

**-టిడిపి పార్టీలో చేరుతామని వైకాపా నాయకులు ఫోన్లు చేస్తున్నారు**

**-నాయకులకు కార్యకర్తలకు డబ్బులు ఇవ్వడం మొదలుపెట్టారు**

**-డబ్బులు ఇవ్వని వారిలో అసంతృప్తి**

**-వైకాపా నాయకులు బీటెక్ రవికి శరవాణిలో అభినందనలు తెలుపుతున్నారు**



**పులివెందుల మేజర్ న్యూస్:** ఎన్నో సంవత్సరాల నుండి వైకాపాను నమ్ముకుని ఉంటే మాకు ఎటువంటి న్యాయం జరగలేదు అని టిడిపి పార్టీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నామని టిడిపి నాయకులకు తెలియజేస్తూ కేవలం కొంతమందికి మాత్రమే నాయకులకు కార్యకర్తలకు డబ్బులు ఇవ్వడం మొదలు పట్టారని, వారిలో కొంతమంది అసంతృప్తి చందడం జరుగుతోందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని కొన్ని పనుల వల్ల బీటెక్ రవికి వైకాపా నాయకులు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని అంతేకాకుండా పులివెందులలో వైకాపా నాయకుల్లో భయం మొదలైందని బీటెక్ రవి పేర్కొన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు శరవాణిలో నాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఎందుకని వారిని ప్రశ్నించగా నీ వల్లనే మాకు డబ్బులు వస్తున్నాయని నీవు తెలుగుదేశం కార్యకర్తలకు ఏం చేసావో మాకు తెలియదు కానీ, మాకైతే చాలా మంచి చేశావని గత నాలుగేళ్ల నుంచి వైఎస్ కుటుంబకులు పట్టించుకునే వారు కాదని ఈరోజు నువ్వు పులివెందులలో టిడిపి ఆఫీస్ కట్టిన తర్వాత ఇప్పుడు మమ్మల్ని గుర్తించి మమ్మల్ని పిలిచి డబ్బులు ఇవ్వడం జరిగిందని ఇదంతా నీ వల్లనే జరిగిందని నీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారన్నారు. వైకాపా నాయకులకు,కార్యకర్తలకుఇచ్చే డబ్బులు సక్రమంగా పంపిణీ చేయాలని వారు మాకు ఫోన్ చేసి వారిచ్చే డబ్బులు సగం డబ్బులు ఇస్తే మీ పార్టీలో చేరుతామని అడగడం జరుగుతుందన్నారు. లింగాల మండలంలో ఒక్కొక్క నాయకునికి మూడు లక్షలు నుండి 15 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. డబ్బులు తేడాలు రావడంతో వారిలో వారికి మనస్పర్థలు వచ్చి టిడిపిలో చేర్దామని అడుగుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయం కోసం ఎంత నీచయానికైనా దిగజారుతారు అన్నారు. పులివెందులలో గెలుస్తామని ప్రతి మీటింగ్లో చంద్రబాబు నాయుడు ఎందుకు చెప్తున్నారంటే మీరు కార్యకర్తలను సరిగా పట్టించుకోవడంతో వారు మనస్థాపానికి గురవుతున్నారని అందుకే పులివెందులలో టిడిపి గెలుస్తుందని చెప్పడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీకి 20 లక్షలు 30 లక్షలు పాడానిధుల కింద గ్రావెల్ రోడ్లు ఇవ్వడం ఆ డబ్బును కార్యకర్తలకు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ సొమ్మును ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పులివెందులలో మేం గెలుస్తామన్నాడడానికి కారణం వారి అభద్రతాభావమే అని ఆయన అన్నారు. పులివెందుల ప్రజలు ఇవన్నీ గ్రహిస్తున్నారని ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పే టైం దగ్గరలో ఉందన్నారు. వైయస్ షర్మిలపై ఘోరంగా ఫేస్బుక్, యూట్యూబ్లో ఇష్టానుసారంగా పోస్టు చేయడం చాలా దారుణమన్నారు. ఇంతవరకు షర్మిల పై ఉన్న అభిప్రాయం కాంగ్రెస్ పార్టీలో చేరుతానే వారు మారడం జరుగుతుందని మీ కుటుంబ విడిపోవడానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రాజకీయం కోసం ఎంత నీచానికైనా దిగజారతాడు అన్నారు. జరగబోయే దినాలలో నిన్ను ఇబ్బందులు పెడతారని నీ పద్ధతిలో నువ్వు పోవాలని షర్మిలాకు ఆయన సూచిస్తున్నా అన్నారు. రాజకీయ అవసరాల కోసం వైయస్ విజయమ్మతో జగన్మోహన్ రెడ్డి తప్పుడు సాక్ష్యం చెప్పించేందుకైనా సిద్ధపడతారని వైయస్ షర్మిల మేల్కోవాలని ఆయన సూచించారు. పులివెందులలో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి వైకాపా నాయకులు ఓర్చుకోలేక డబ్బులు ఎర వేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా జరగబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తొండూరు మండలంలో మొన్న జరిగిన డ్వాక్రామీటింగ్లో మహిళలను పిలిచి చీరలు పంపిణీ చేసే కార్యక్రమంలో చేపట్టడానికి కారణం ఏమిటో ప్రజలకు అర్థమైంది అన్నారు. ఏప్రిల్ లో జరగబోయే ఎన్నికలలో ఒక్క రూపాయి డబ్బు కూడా పంచకుండా జిమ్మికల్ చేయకుండా ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా ఉంటే ఎవరు సత్తా ఏమిటో తెలుస్తుంది అన్నారు. ప్రజలు మీరు పెట్టిన పథకాలు చూసి చీదరించుకుంటారో, ఆదరించుకుంటారో అర్థమవుతుందన్నారు. ప్రజల ఆదరిస్తే రాజకీయ సన్యాసం చేస్తామని ఆయన అన్నారు. నాయకులు గానీచోట, మోటా నాయకులు ఈ సవాళ్లను స్వీకరించుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన తోనే మార్పు సాధ్యం

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం లోని పలు గ్రామాలలో కొండల్ తూర్పు, బడిసి లంక, తిమ్మసముద్రం, పాపన్నగారి పల్లి,కేతిరెడ్డిగారి పల్లి,గడ్డమీదపల్లి,నైనారివరిపల్లి,సుంటావారిపల్లి లలో 139వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ,వాటిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, జనసేన తోనే మార్పు సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. మండలంలోని ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు.




సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి



## గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

– ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలనుసద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాల,చక్రాయపేట జూనియర్ కళాశాలతోపాటుఇతర కళాశాలలను సందర్శించి.. విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల నందు అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.25 కోట్ల వ్యయంతో తలపెట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధునాతనసదుపాయాలు,నూతన భవనాలు నిర్మిత మైతున్నట్లు వెల్లడించారు. అలాగే సీఎం జగన్ ఆకా ంక్ష మేరకు ప్రతి గ్రామీణ విద్యార్థి ఉన్నత చదువులు చదివే అవకాశాన్ని కల్పించారని, అందుకు అను గుణంగా కళాశాలలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఉన్నత విద్యను అందుబాటు లోకి తీసుకు రావడం జరిగిందన్నారు. అలాగే యూజీసీ నిర్దేశం మేరకు పిహెచ్డీ, యూజీసీ నెట్, సెట్ పరిక్షల్లో ఉత్తీర్ణులై..ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకుల తోమంచి బోధన సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా ఎన్ఎస్ఎస్, వివిధ క్రీడా రంగాల్లో కళాశాలస్థాపించిన అనతికాలంలోనే జిల్లాలో మంచి గుర్తింపు సాధించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తమ విద్యాభ్యాసాన్ని మరింత ఉన్నతంగా రానించి, అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యా పకులు గంగాధర్, మాధవరావు, డాక్టర్ సుధాకర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా షాది ఖానా పనులు

**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** సింహాద్రిపురంలో వైయస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో శరవేగంగా ముస్లిం మైనారిటీ షాది ఖానా రెండు కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుతొంది, గత ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులు షాది ఖానా కడతామంటూ పెద్దపెద్ద శిలాపతకాలు బోర్డులు పెట్టి అక్కడ ఒక్క ఇటుక కూడా పేర్చలేదు మైనారిటీలను తెలుగుదేశం నాయకులు మోసం చేశారు. జగనన్న ప్రభుత్వంలో వైయస్ అవినాష్ రెడ్డి మాట ఇచ్చిన విధంగా సింహాద్రిపురంలో షాది ఖానా పనులు శరవేగంగా జరుగుతున్నాయి తొందరలో షాది ఖానా ప్రారంభించనున్నారు .అలాగే జగనన్న ప్రభుత్వంలో మైనారిటీలకు ఎంతో మేలు జరిగింది ఏ నాయకుడు కూడా చేయని విధంగా జగనన్న మైనారిటీలకు చాలా మేలు చేశారు వచ్చే 2024 ఎన్నికల్లో జగనన్నను అవినాష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాంఅని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముస్లింనాయకులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరిక

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఖాజీపేట మండలం కూనవారి పల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వారి అనుచర వర్గం పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో తెలుగుదేశంపార్టీ లో చేరికమైదుకూరు నియోజక వర్గం ఖాజీపేట మండలం కూనవారి పల్లె గ్రామానికి చెందిన రెడ్డెరి సుబ్బిరెడ్డి,తుపాకుల రఘురామిరెడ్డి ఉప సర్పంచ్, సురేంద్రరెడ్డి,రెడ్డెరి చంద్రహాసన్ రెడ్డి,గుమ్మా ప్రతాప్ రెడ్డి,జడ శివకుమార్ రెడ్డి,తుపాకుల లక్ష్మీరెడ్డి,ములపాకసాంబశివారెడ్డి, నాగేశ్వరరెడ్డి, పాలూరు శివారెడ్డి, కొండు వెంకట రెడ్డి,శ్రీనివాసుల రెడ్డి,బి.గురివిరెడ్డి వీరి తో పాటు తదితర వారి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాల



వారు తెలుగుదేశం పార్టీ లో మైదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తో పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని,పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరూ కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషి చేయాలనిఈసందర్భంగాకోరడమైనది. మండలం అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.



## గ్రామస్తులు తాగునీటి కోసం నిరసన...

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం, చౌడసముద్రం పంచాయతీ కనికల తాండ వాసులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ రాంబాబు నాయుడుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని,గత రెండు నెలలుగా తమ గ్రామానికి తాగునీరు అందించడం లేదని తెలిపారు.మేము కూలి పనులు వదిలి ప్రతిరోజు వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నట్లు వాపోయారు. గ్రామానికి తాగునీటి బోరు ఉన్న నీటి సౌకర్యం కల్పించలేదని తెలిపారు. అనంతరం ఎంపీడీవో పోలప్పకు మహిళలు వినతీపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో పోలప్ప స్థానిక సర్పంచ్ రాంబాబు కనికలతండా కు చేరుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన వారిలో సుజాత, రవీంద్ర నాయక్, జయమ్మ, నాగులమ్మ, లచ్చి, కమలమ్మ, ప్రమెలమ్మ, తిప్పమ్మ, అమరావతి, మునీంద్రా నాయక్, బాలాజీ నాయక్, కల, అమల, సుబ్బమ్మ, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారులకు అండగా ఉంటా

– మదనపల్లె వైసిపి ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ స్పష్టం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అనాథ బాలల కోసం దీక్షకు దిగిన బహుజన సేన నాయకులకు మదనపల్లె వైసిపి ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్, తహసీల్దారు మహబూబ్ చాంద్ హామీ ఇవ్వడంతో దీక్ష విరమించినట్లు బహుజన సేన అధ్యక్షులు శ్రీచందు ప్రకటించారు. ఈనెల 26వ తేదీ నుంచి బహుజన సేన ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ ఎదుట చైతన్య సర్వీస్ సొసైటీ ఆద్వర్యంలో దీక్ష చేపట్టారు. పలు సంఘాల నాయకులు,ప్రజా సంఘాల వారు బహుజన సేన దీక్షకు మద్దతునిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం మద్యాహ్నం మదనపల్లె వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్ అహమ్మద్,మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర,తహసీల్దారు మహబూబ్ చాంద్ దీక్ష శిబిరానికి చేరుకొని జరిగిన పరిణామాలు తెలుసుకున్నారు. దీక్ష చేస్తున్న వారితో నిస్సార్ అహమ్మద్ మాట్లాడి



సమస్య పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ అనాథ పిల్లలకు స్థలంతో పాటు భవన నిర్మాణానికి కూడా తన వంతు సహకారం అందించి సాయం చేస్తామని ప్రకటించారు. అనంతరం బహుజన సేన వ్యవస్థాపకులు శ్రీచందు మాట్లాడుతూ అనాథ పిల్లల పోరాటానికి మద్దతు ఇచ్చిన అందరికీ పేరు పేరునా ఉద్యమ వందనాలు తెలియజేశారు. భవిష్యత్తులో అనాథ చిన్నారులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి కొండుపల్లి ఆనంద్,ఆటో యూనియన్ నాయకులు రాఘవేంద్ర యాదవ్,అన్నమయ్య జిల్లా సెక్రటరీరూపక్‌నాయక్,ఎస్టీకార్యదర్శినవీన్ నాయక్, చంద్ర శేఖర్,బహుజన సేన టౌన్ నాయకులు వెంకీ,గంగాధర్,వంశీ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దత్త సాయి జూనియర్ కాలేజ్ వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల లోని దత్త సాయి జూనియర్ కళాశాల 18వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. తక్కువ ఫీజు తో విద్యార్థులను విద్యను అందిస్తున్న కరస్పాండెంట్ ను అభినందించారు అలాగే విద్యార్థులు ఎగ్జామ్స్ లలో ఎలా చదవాలో మెలకువలను చెప్పారు. చివరి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇక్కడికివిచ్చేసినఅతిధులకుసన్మానం చేయడం జరిగింది. అంతరం సంస్కృతి కార్యక్రమాలుజరిగాయి ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రత్న స్వామి కరస్పాండెంట్ వెంకట్రామిరెడ్డి ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్రను సన్మానించిన కమిషనర్ జబ్బర్ మియా



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నటువంటి జబ్బర్ మియా మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్రని మర్యాద పూర్వకంగా కలిసి మున్సిపల్ చైర్మన్‌ని శాల్వా పూలమాలతో సత్కరించి మున్సిపాలిటీ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో వృద్దుడు (70) గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా హాస్పిటల్‌సిబ్బందిపత్రికప్రకటన ఇవ్వగా బంధువులు ఎవరు లేకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరె లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. కార్యక్రమానికి అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సిఇఒ మల్లికార్జున,భార్గవ్ సాయి(ఫౌండేషన్ ట్రెజరర్), సుబహాస (టౌన్ ప్రెసిడెంట్), తిరుపల్ (సెక్రెటరీ),కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు దెబొరా,సుమన్ బాబు,సురేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజోలి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలి



### టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాజోలి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని పాదయాత్ర చెప్పడం జరిగిందని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు సోమవారం ఉదయంరాజోలి ప్రాజెక్టు కింద భూ నిర్వాసితుల పరిహారం కొరకు పాదయాత్ర చేపట్టిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ కార్యక్రమానికి జమ్మల మడుగు నుంచి నియోజకవర్గ నాయకులు కార్య కర్తలు భారీ వాహనశ్రేణి నడుమ పెద్దముడియం కు చేరుకున్న భూపేష్ రెడ్డి కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తల నడుమ పెద్ద మడియంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, తెలుగుదేశం జెండా ఆవిష్కరిం చారు. సుంకులమ్మ, గంగమ్మ దేవాలయాలలో టెంకాయ కొట్టి పూజ నిర్వహించారు. పెద్ద ముడియం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పాదయాత్రను మొదలుపెట్టి పాలూరు, చిన్నముడియం, ఘర్షలూరు గ్రామాల మీదుగా సాగించి నెమల్ల దిన్నె గ్రామంలో బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ రాజోలి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇప్పుడున్న ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నదని అంతేకాకుండా ప్రశ్నించిన రైతులను సైతం దుర్భాషలాడుతూ దాడులు చేస్తున్నారని విమ ర్శించారు. ఈ ప్రాజెక్టు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తర్వాత రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా శిలాఫలకం వేయడం జరిగిందని కానీ ప్రాజెక్టు కింద కోల్పోయిన రైతులకు ఏమాత్రం న్యాయం చేయకుండా నష్ట పరిహారం చెల్లించకుండా ఇష్టం వచ్చినట్లు ఈ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ శివనాథ రెడ్డికడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి, సీఎం. సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జగదీష్, నాగార్జున నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, ముంపుగు గురైన రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



# కడపలో వై.ఎస్.షర్మిల అధ్యక్షతన సమావేశం

### – హాజరైన ఎస్.రెడ్డి సాహెబ్,ఇతర నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య మరియు కడప జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశం ఏపీసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అధ్యక్షతన సోమవారం కడప నగరంలో జరిగింది. ఈ సమావేశానికి మదనపల్లె నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మదనపల్లి నుండి ఒక బస్సు తొమ్మిది వాహనాలలో అధిక సంఖ్యలో తరలివచ్చారన్నారు.పీలేరు కన్వీనరుగా సమావేశం లో వేదికపై ఉన్న ఎస్.రెడ్డి సాహెబ్ రాష్ట్ర ఏపీసీసీ అధ్యక్షురాలును మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి తన నియోజకవర్గం గురించి కొన్ని సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ మరియు ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని ఎన్నివిధాలుగా నాశనం చేయాలో అంతా చేసారని వై.ఎస్.షర్మిల చెప్పారన్నారు.ఆ కారణంగా ఇప్పుడు రాష్ట్రం అత్యంత దుర్భర స్థితిలో వుందని,అలాగే వైసిపి తొత్తులు తనపై ఎంతటి అమానుషమైన, విషపూ రితమైన వ్యాఖ్యలు చేస్తున్నారో దానికి మూల్యం చెల్లించుకుంటారని తెలియజేశారన్నారు.కాబట్టి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి నాయకులు,కార్యకర్తలు గెలిపించుకోవాలని ఆమె సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అల్లా బకాష్,మహబూబ్ పీర్,బుక్యా రాజశేఖర్ నాయక్,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



# రాజంపేటకు చేరిన కార్మికుల చైతన్య యాత్ర

### బత్యాల ఆదేశంతో కార్మిక నాయకులకు ఘన స్వాగతం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక చైతన్య యాత్ర సోమవారం నాడు రాజంపేటకు చేరుకోగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాల మేరకు రాజంపేటలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలుపదాధికారులు, కార్మి కులుపెద్ద ఎత్తున పాల్గొని చైతన్య యాత్రలో వచ్చిన టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు జి రఘురామ రాజు, ప్రధాన కార్యదర్శి అం బూరి సింధుజ, ఉపాధ్యక్షుడు అం బూరి మల్లికార్జునకి బస్‌లో వచ్చిన కమిటీ సభ్యు లకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ముందుగారాజంపేటబైపాస్‌లోనిస్వర్గీయ నంద మూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం టిఎన్టి యుసి జెండాను ఎగరవేసి, అక్కడకు విచ్చేసిన కార్మి కులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని తప్పనిసరిగా కార్మికులందరికీ మునుపటిలాగా పనులు దొరుకుతాయని. కార్మికుల భవిష్యత్తు కు గ్యారెంటీచంద్రబాబునాయుడుతోనే సాధ్యమని హిత వుపలికారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వా హకకార్యదర్శిడాక్టర్‌చెన్నూరు సుధాకర్, పట్టణ అధ్యక్షుడుదగ్గుపాటిసుబ్రహ్మణ్యం నాయుడు, కార్మిక విభాగంఅసెంబ్లీఉపాధ్యక్షుడుచేరి బాలాజీ, కార్యదర్శి కె.ఆర్ రమణ రాజు ఇంకా పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు,పదాధికారులు పాల్గొన్నారు

# వికలాంగురాలి స్థలం కబ్జాచేసిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ సుధాకర్ మాదిగ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్ లో వికలాంగురాలు మానుకింది దస్తగిరమ్మకు చెందిన 2 సెంట్ల స్థలాన్ని కబ్జా చేయాలనుకున్న సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ. సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాధితురాలు దస్త గిరమ్మతో పాటు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అమృతనగర్ లోని ఖాళీ స్థలాలను కబ్జా చేస్తూ తన ఆధీనంలో పెట్టుకొని తన అనుచరులైన ఓబులేసు మరి కొంతమందిచే కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం తహసీల్దారు వినతిపత్రాన్ని సమర్పిం చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బాధితురాలు దస్తగిరమ్మ, ఎస్సీ జనసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ పి.శివకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు పెద్దిరాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బత్తల సుబ్బరాయుడు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బి.రాజేశ్వరి, రాష్ట్ర కార్య దర్శి మద్దిలేటమ్మ, మహిళా నాయకురాలు ఇమా ంబి, మాలమహానాడు మండల అధ్యక్షులు స్వామి దాసు, ఎమ్మార్పీఎస్ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెంబకూరులో మెగా హెల్త్ క్యాంపు

### – ప్రజల నుండి విశేష స్పందన
### – అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెంబకూరు నందు స్వర్గీయ హుల్లూరు కృష్ణ మూర్తి జ్ఞాపకార్థం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.ఆదివారం జరిగిన ఈ మెగా హెల్త్ క్యాంపుకు బెంగళూరు మహావీర్ జైన్ హాస్పిటల్ నుండి కంటి స్క్రీనింగ్, నెఫ్రాలజీ,జనరల్ మెడిసిన్,డయాబెటిక్ ఫుట్ విభాగాలను సంబందించిన డాక్టర్లు పాల్గొనడం జరిగింది.ఈ శిబిరంలో మొత్తం 475 మందికి స్క్రీనింగ్ చేయగా అందులో 65 క్యాటరాక్ట్ సర్జరీల కోసం ఎంపిక చేయబడ్డారని వెల్లడించారు.అలాగే 20 మంది డయాబెటిక్ ఫుట్ కు ,39 మంది నెఫ్రోలాజీకి రెఫరల్ చేయగా,బ్లడ్ షుగర్ మరియు జనరల్ మెడిసిన్ కు సంబందించిన 120 మందికి వైద్యసేవలు అందించడం జరిగిందని స్పష్టం చేశారు.ఈ శిబిరంలో లయన్ సభ్యులు,వివిధ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ చెంబకూరు నందు మెగా హెల్త్ క్యాంపు జయప్రదం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.లయన్స్ క్లబ్ గ్రామీణ మరియు పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణతోపాటు అంధత్వ నిరవాణ కోసం ఎల్లప్పుడు ముందుంటుందని ప్రకటించారు.భవిష్యత్తులోను ఇలాంటి క్యాంపులు మరిన్ని చేయడానికి ముందుకు వస్తామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ కంటి ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు,పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,కంటి వైద్యులు డాక్టర్ టి.నివేదిత,డాక్టర్ రేవతి,డాక్టర్ హుల్లూరి హరి,డాక్టర్ తేజశ్వని,డాక్టర్ సురేష్,డాక్టర్ వినయ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో, పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జేఈ శివ దినేష్ వెల్లడించారు. గండిరోడ్డు, ఇమామ్ నగర్, శ్రీరామనగర్, పుల్లయ్యతోట, తిరుమల థియేటర్ సెంటర్, కాటా రామయ్య ప్రాంతంలో మంగళవారం ఉదయం9నుంచిమధ్యాహ్నం2గంటలవరకువిద్యుత్ సరఫరా ఉండద న్నారు.అలాగేరామిరెడ్డిపల్లి,ముతుకూరు ఫీడర్లలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 1.30 నుంచి సాయంకాలం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని గుర్తించి వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# కోటిరెడ్డి కళాశాలలో ఎగ్జామినేషన్ సెల్ ఇంటర్వ్యూ

### ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష..



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని మహిళా కోటిరెడ్డి కళాశాల నందు ఎగ్జామినేషన్ సెల్లో పనిచేయుటకు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగంకొరకుదరఖాస్తు చేయుటకు అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష తెలిపారు, ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళ కళాశాలయందు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగం కొరకు కావలసిన విద్యార్హతలు బిఎ, బీకాం, బీఎస్సీ, కంప్యూటర్స్ అభ్యర్థులకు ఎమ్మెస్ ఆఫీస్ లో అనుభవం ఉండవలెను అని తెలిపారు, అర్హత గలవారు 03,02, 2024 రోజున ఉదయం 11 గంటలకు మీయొక్క ధ్రువీకరణ పత్రములతో ఇంటర్వ్యూకి హాజరు కావాలని అన్నారు.

## నూతన గవర్నమెంట్ హాస్పిటల్, కార్యాలయాలకు మోక్షం ఎప్పుడో ?



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఇంకా అది నోచుకోలేదు, అలాగే అభివృద్ధి అధికారి కార్యాలయాల సముదాయంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ప్రారంభోత్సవానికి ఇంకా నోచుకోలేదు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్నో ప్రభుత్వ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కారణాలు ఏమో తెలియదు గానీ, ప్రారంభానికి నోచుకోవడం లేదు. కలెక్టర్, ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వం భవనాలను ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో తీవ్ర అన్యాయం

**- రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్ ఆరోపణ**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె బరిలో బలమైన సామాజిక వర్గానికి చెందిన బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో అన్ని పార్టీలు మోసం చేశాయని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్ ఆరోపించారు.సోమవారం రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రసాద్ రాయల్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో 56 వేల ఓట్లు ఉన్న బలిజ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత అంతంత మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక సమీకరణాల పేరుతో బలిజలకు ప్రతిసారి మోసం జరుగుతోందని వెల్లడించారు.పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె,పీలేరు నియోజకవర్గాలలో అత్యధికంగా బలిజ ఓటర్లు వున్నారని,రాజంపేట పార్లమెంటు పరిధిలో బలిజ సామాజిక వర్గం అత్యధికంగా నాలుగు లక్షలకు పైబడి ఓట్లర్లు వున్నారని వెల్లడించారు.మదనపల్లె నియోజకవర్గంలో దొడ్డ సీతారామయ్య తర్వాత బలిజ సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్,టిడిపి,వైసిపిలో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదన్నారు.నిజాయితీ పరుడైన దొడ్డ సీతారామయ్య బలిజ జాతి ఆణిముత్యమని అభివర్ణించారు.బలిజలకు అధిక ప్రాధాన్యత కల్పించిన పార్టీకే ఓట్లు వేస్తామని,రాజకీయంగా,ప్రజాప్రతినిధులుగా అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ప్రముఖులు,నాయకులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి





**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** రాజంపేట మండలం బోయినపల్లి వై జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మృతులు రాజంపేట మండలం గుండ్లూరు గ్రామానికి చెందిన రమణయ్య, బ్రహ్మయ్యగా గుర్తించారు. రాజంపేట నుంచి గుండ్లూరు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్టుగా అనుమానిస్తున్నారు.దీనితో భారీగా ట్రాఫిక్ కి అంత రాయం ఏర్పడింది ఈ విషయం తెలుసు కున్న రాజంపేట రూరల్ పోలీస్ లు సంఘీటన స్థలం కి చేరుకొన్ని ట్రాపిక్ ని క్రమబద్ది కరించారు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు..



## దుష్ట పాలనకు అంతం ముందించాలి..

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** నగరంలోని రహమతీయ ఫంక్షన్ హాల్ నందు వి ఎస్ అమీర్ బాబు, లక్ష్మి రెడ్డి ఆమూరి బాలదాసు గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు ఈ సమావేశంలో వి ఎస్ అమీర్ బాబు లక్ష్మి రెడ్డి బాల దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసి పరిపాలన కొనసాగుతూ ఉందని అనేక రకాలుగా ప్రజలు దోపిడీకి గురవుతూ మానప్రాణాలను రక్షణ లేకుండా పోయిందన్నారు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ కనార్చిని ధ్యేయంగా పరిపాలన చేస్తున్నాడన్నారు ఈ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ చెప్పి వాగ్దానం చేసిన వాటి నిర్మాణాలు ఎక్కడ ఆచరణలో అమలు కాలేదు అన్నారు గతంలో ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ,చంద్రబాబునాయుడు ఆరోగ్యశ్రీ కి వన్నె తెచ్చి పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా అనేకమైన వైద్య సేవలు అందిస్తే ప్రజల ఆదరించారు అన్నారు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆరోగ్యశ్రీని అస్తవ్యస్తం చేసి పేదవాడు ఈరోజు ఆరోగ్యశ్రీకి అర్హత లేకుండా చేశారన్నారు. దాదాపు ప్రవేటు ఆసుపత్రులకు పదివేల కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్ల తాము ఆరోగ్యశ్రీని కొనసాగించలేమని ఆసుపత్రి యాజమాన్యం జగన్ మోహన్ రెడ్డి చెప్పేశారన్నారు . మరి ఇంత దుర్మార్గంలో ఉన్నటువంటి పరిపాలన ఈ రాష్ట్రంలో కొనసాగుతుందన్నార తిడ్కో గృహాలు ప్రతి పేదవానికి అందించాలనే ఉద్దేశ్యంతో నాణ్యమైన మెటీరియల్ వాడి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు ఆ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయిస్తే ఎక్కడ చంద్రబాబునాయుడు కి పేరు వస్తుందో చెప్పి ఆ ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారన్నారు .రాజధాని నిర్మాణం పేరుతో పదివేల కోట్ల రూపాయలు స్టీలు ,సిమెంటు, కంకర, కడ్డీలు ఇటుకలను స్టాక్ పెడితే నువ్వు ముఖ్యమంత్రి అయిన తర్వాత వాటి అన్నిటిని కూడా నిర్వీర్యం చేశారన్నారు సాగునీరు ,తాగునీరు పైన ప్రత్యేక దృష్టి సారించిన చంద్రబాబు నాయుడు పట్టిసీమను గోదావరి జలాలను కృష్ణాజిల్లాలను రాయలసీమకు తరలించి లక్షలాది ఎకరాలకు నీరు అందించే బహత్రమైనటువంటి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్వీరం చేసి గోదావరి నీళ్లు కృష్ణల ద్వారా రాయలసీమ మళ్ళించే విషయంలో ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నార ధన అర్జన ధ్యేయంగా రౌడీయిజం దుర్మార్గమైన పరిపాలన ఈ రాష్ట్రానికి అందించారన్నారు ప్రజలు ఏమాత్రం ఎక్కడ కూడా ప్రశాంతంగా జీవించే పరిస్థితిలో లేరన్నారు ఈ కార్యక్రమంలో పాలకొండ గుడి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, కడప తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, ఆరవ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ,ఉక్కాయ పల్లె రాజన్న యాదవ్ , తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలో పోస్టులకు గడువు పెంపు

**-ప్రభుత్వ వైద్య కళాశాల ఎండిఎంఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ..**

**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల నందు పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ఎండిఎంఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ మరియు క్యాన్సర్ కేర్ సెంటర్ లో 68 పోస్టులకు నోటిఫికేషన్ ఈ జనవరి 24వ తేదీన ప్రకటన విడుదల చేయడం జరిగినది, అలాగే జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆదేశానుసారంగా దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 30వ తారీకు వరకు గడు పెంచడం జరిగిందని తెలిపారు, దరఖాస్తుదారులు దీనిని గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ శవానికి అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యం తో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడు (70) సోమవారం మరణించగా, బంధువులు ఎవరు లేకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిఇఒ మల్లికార్జున, ఫౌండేషన్ ట్రేజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, సెక్రెటరీ తిరుపల్, కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు దెబొరా, సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

